జాడ తెలియని జయ

సుజనశ్రీ

రైలు, స్టేషన్లో ఆగిందోలేదో, అంతలోనే గార్డు విజిల్ వేసి పచ్చజెండా ఊపాడు.

అదో చిన్న స్టేషను. కారడవుల మధ్య రైలు పెట్టెలోంచి మమత హడావిడిగా దిగింది, ఒక చేత్తో బ్యాగ్, మరో చేత బాంబ్ సూట్ కేస్‌తో.

రైలు కదిలి పోయింది. ప్లాట్‌ఫారమ్ మీద మమత ఒక్కతే ప్రయాణికురాలు దిగింది. ఆమె తప్పితే ఆ స్టేషన్లో ఎవరూ ఎక్కినవారులేరు, దిగినవారూలేరు.

తనను రిసీవ్ చేసుకోవటానికి ఎవరన్నా వచ్చారేమో అని స్టేషన్‌లోనూ రోడ్డుమీదకూ తేరిపార చూసింది మమత. కాని ఎవరూ కనబడలేదు ఆమెకు. టిక్కెట్లిచ్చే చోట వాకబు

చేద్దామని వెళితే అక్కడా ఎవరూ లేరు. బహుశా ఈ స్టేషన్లో ఎవరూ రైలెక్కరని స్టేషను మాస్టరుకు బాగా తెలుసు కాబోలు అనుకుంది మమత.

తనకు ఇక ఆ మట్టి రోడ్డుమీద కాలినడకే శరణ్యం కాబోలు అని నిట్టూర్చింది మమత. తన స్నేహితురాలు జయ వ్రాసిన ఉత్తరంలోని వివరాలు ఆమె మదిలో మరోసారి మెదిలిసయ్.

"ప్రాణ ప్రదమైన మమతా,

నా వివాహం ఇంకా రెండునెలల్లో జరగబోతున్నదని తెలపటానికి సంతోషిస్తున్నాను. నేను మనసారా ప్రేమించిన సుందరమే వరుడు. నీవు నా చెంత ఉండాలి తప్పకుండా. అన్నట్టు నీ పెళ్లికి నేనూ, నా పెళ్లికి నీవూ తోడి పెళ్లికూతుర్లుగా ఉండాలని మనం ఒప్పందం చేసుకున్నాం గుర్తుందా.

ఈ లోపుగానే నీవు వెంటనే బయలుదేరి రావాలి. నా పెళ్లికి అనుకోని అవాంతరాలు వచ్చిపడేలా ఉన్నయ్. అందుకు నీ సాయం చాలా అవసరం. ఈ ఉత్తరాన్ని టెలిగ్రామ్‌గా భావించి వెంటనే రావాలి సుమా!" వీలయితే స్టేషనుదగ్గరకు నేను వస్తాను. లేదా సుందరాన్ని పంపుతాను.

నీ ప్రాణ స్నేహితురాలు

జయ

తనూ, జయ కాలేజీలో క్లాసుమేట్స్. జయ తండ్రి అదేదో అడవి ప్రదేశంలో పెద్ద బంగళా కట్టాడు పాలరాతితో. అడవిలో చౌకగా లభ్యమయ్యే కలప వ్యాపారం ఉంది ఆయనకు. అదీగాక, అతడుండే గ్రామంలో, అతడి ఎస్టేట్‌లో పాలరాతి క్వారీ ఉంది. దానిపై లక్షలు గడించాడు జయ

తండ్రి లక్ష్మణరావు.

లక్ష్మణరావు మిలిటరీలో పని చేసి విరమించుకుని, తరువాత ఈ వ్యాపారాన్ని మొదలెట్టాడు. అతడి భార్య చాలాకాలం క్రితమే చనిపోయింది. లక్ష్మణరావు మళ్లీ వివాహం చేసుకోలేదు.

స్టేషను అనబడే సిమెంటు రేకుల షెడ్‌లో నిలబడి, కాలి నడకనే బయలుదేరుదామా అనుకుంటూ ఉండగానే, రోడ్డు మీద దూరంగా ఎర్రని దుమ్ము రేగటం కనుపించింది ఆమెకు.

బహుశా రోడ్డు వెంట ఏదైనా కారుగానీ, గుర్రపుబండీగాని వస్తూండవచ్చు అనుకుంది మమత. ఆమె అంచెనా నిజ మయింది.

పాతకాలం రాజాలు వాడే గుర్రపు బగ్గీ, 'విక్టోరియా 404' సినిమాలోలాంటి గుర్రపు బగ్గీ వచ్చి స్టేషనుముందు ఆగింది.

దాదాపు ఆరడగుల ఎర్రని అందమైన వ్యక్తి బండిమీద నుంచి క్రిందకు దూకాడు, చేతిలోని కొరడాతోనే. బెల్ బాటం ప్యాంటూ, దానికి సరిపోయే చొక్కా, పొడవాటి మీసాలూ, మీసాల చివరల్ని అందుకోవటానికి ప్రయత్నించే చంపల మీది జుట్టూ. అతడు అధునాతనంగా కనుపించాడు మమతకు.

నాగరికతకు దూరంగా ఉన్న ఈ అడవిలో ఆ మాత్రం అందగాడు, నవీన నాగరికతకు అనుగుణంగా ఉన్న వ్యక్తినిచూసి మెచ్చుకుంది మమత.

ఇతడే జయ వరించిన సుందరం అయి ఉంటాడు. మొత్తానికి, జయ మంచి ఎన్నికే చేసింది, అని ఆమెను మనసులోనే అభినందించింది మమత.

"మీరు మమతకదూ?" అతడు దగ్గరకు వచ్చి సౌమ్యంగా

అడిగాడు.

"అంటే మీరు సుందరం అయిఉండాలి." మమత చిరునవ్వుతో జవాబిచ్చింది.

"ఆలస్యానికి క్షమించాలి. అప్పటికీ త్వరగానే బయలుదేరాలని అనుకున్నాను. కానీ అర్జెంటు పనులవల్ల......"

"ఫరవాలేదులెండి." అంటూ మమత తన బ్యాగ్, సూట్ కేసుని బగ్గీలో పడేసి, అందులో ఎక్కి కూర్చుంది.

సుందరం తన చోటులో కూర్చుని, కళ్లేలు అందుకుని "చల్." అంటూ గుర్రాల్ని అదిలించాడు.

2

"జయ రాలేక పోయిందా? ఆమె ఎలా ఉంది? తన పెళ్లి హడావిడితో ఇల్లంతా నానా హంగామా చేస్తుండాలి. అవునా?" జయ గురించి తన కుతూహలాన్ని ఆపుకోలేక అడిగేసింది మమత.!

"ఓ! జయ గురించా? ఇంటికి వెళ్లాక మాట్లాడుకోవచ్చులెండి ఆమె గురించి."అతడు ముభావంగా అనడం మమతకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

తను వివాహమాడబోయే అమ్మాయి గురించి, అతడు అదోలా అనటం ఆమెకు గిట్టలేదు. జయ లోగడ వ్రాసిన ఉత్తరంలో తనూ, సుందరం గాఢంగా ప్రేమించుకున్నట్టూ, ఎంతో అన్యోన్యంగా, ఒకరిపట్ల ఒకరు ఆప్యాయతగా ఉన్నట్టు రాసింది.

"ఇక్కడినుంచి ఊరు ఎంత దూరం ఉంటుంది?" మమత అడిగింది.!

"రెండు మెళ్ల పైనే! లక్ష్మణరావు ఇల్లు గ్రామం మొదట్లోనే ఉంది. మా ఇల్లు అక్కడికి దగ్గరలోనే ఉంది. మా

అమ్మా, నాన్న ఇద్దరూ చాలా కాలం క్రిందటే చనిపోయారు. ఈ మధ్యవరకూ, మా నాయనమ్మ ఒకామె నా ఆలనా పాలనా చూస్తుండేది. నిరుడేడాది ఆమె గూడా దేముడి దగ్గరకు వెళ్ళి పోయింది. ఇప్పుడు నేను ఒంటరి వాడ్ని.''

''ఇంకెంతకాలం లెండి? మీకు తోడువస్తోంది గదా త్వరలోనే! అయినా అంతటి పెద్ద కొంపలో లక్ష్మణరావూ, జయా, తండ్రీ కుమార్తె లిద్దరే ఎలా ఉంటున్నారో! పని మనుషులున్నారనుకోండి! అది వేరే విషయంగదా?''

''అయితే మీకు జయ తండ్రి మళ్ళీ వివాహంచేసుకున్న విషయం రాయలేదా?'' సుందరం అడిగిన ప్రశ్నకు మమత ఆశ్చర్య పోయింది.

''ఏమిటీ? లక్ష్మణరావు వివాహం చేసుకున్నాడా? ఇన్ని సంవత్సరాలు కుమార్తె కోసం వివాహమాడకుండా ఉన్నవ్యక్తి, ఈ వయసులో పెళ్ళి చేసుకున్నాడా? ఆశ్చర్యంగా ఉందే? కుమార్తెకు పెళ్ళి చేయాల్సింది పోయి, తనే ముందు చేసు కున్నాడా?''

''లక్ష్మణరావు పాలరాయి వ్యాపారంమీద మద్రాసు వెళ్ళా డట. అక్కడే ఆతనికి వరలక్ష్మితో పరిచయం అయి, క్షణాల మీద రిజిస్ట్రార్ సమక్షంలో పెళ్ళాడి, ఆమెతో ఇంటికి తిరిగి వచ్చాడు. వరలక్ష్మి, తన పోషణలో ఉన్న చెల్లెలు పద్మినీ, తమ్ముడు నాగరాజులను గూడ తన వెంటే తెచ్చింది.''

''పాపం! జయకు తల్లి ప్రేమ ఎలా ఉంటుందోతెలీదు, కాని తండ్రి పాలనలో ఆమెకేలోటు రాకుండా జరిగిపోతున్నది. ఇప్పుడా తండ్రి, ఈ వయసులో మరో సుందరాంగిని భార్యగా జేసుకుని తెచ్చుకున్నాడంటే, జయకు అది పెద్ద షాక్‌గా పరిణమించి ఉండాలి.''

"నిజానికి ఆమె సవతి తల్లి జయను ప్రేమగానే చూసు కుంటూన్నది. అయితే జయకు మాత్రం, ఇంతకాలం తనను మరచిపోయి మరో వగలాడివలలో పడ్డాడని ఎంతో బాధ పడింది." సుందరం దీనంగా చెప్పాడు.

"వరలక్ష్మి స్వభావం ఎలాటిది?"

"ఆమె మంచి అందగత్తె. నెమ్మదైన స్వభావంకలది. ఇల్లూ, భర్తా అంటే ఆమెకు అభిమానం. కాకపోతే వయసు మీరినా వాడ్ని పెళ్ళాడింది. పైగా పట్నంలో నివసించిన వ్యక్తి, ఈ అడవిలో ఒక సినిమాగానీ, లేదా షాపింగ్ సౌకర్యం గానీ లేకుండా ఎలా నివసించ గలుగుతున్నది అనే నా అనుమానం!"

"ఆడవాళ్ళు కొత్త పరిసరాలకు ఇట్టే అలవాటు పడి పోతారు. ఆమె చెల్లెలూ, తమ్ముడూ ఎలాంటి వారోచెప్పండి?" మమత కుతూహలంగా అడిగింది.

"ఆమె చెల్లెలు పద్మిని గూడ అందమైనదే! మీరా అంత అందగత్తె కాదనుకోండి. మంచి కలుపుగోలుతనం గలవ్యక్తి, కాని ఆమెకు అంతలోనే కోపం, అంతలోనే దుఃఖం కలుగు తుంటయ్. ఒట్టి అసూయా పరురాలిలా తోస్తుంది. ఆమె తమ్ముడు నాగరాజు నాజూకు మనిషి. పైగా సుకుమారుడు. ఆడపిల్లగా పుట్టాల్సింది, పొరబాటున మొగపిల్లవాడిలా పుట్టాడు."

"అంత అసూయా పరురాలితో జయ ఎలావేగుతోందో?"

"పద్మినికీ, నాగరాజుకీ ఈ అడవిలో భవంతి సుతరామూ నచ్చలేదు. అంత అందంగా కట్టిన పాలరాతి భవంతిని చూసి అదేదో ఈజిప్టు రాజులు కట్టించిన సమాధిలా ఉందని గేలి చేశారు."

"ఇంతకు పూర్వం ఆ భవనం బోసిగా ఉండేది. ఇప్పుడు ఈ జనాభాతో ఇల్లు నిండుగా ఉండి ఉంటుంది!"

"అవుననుకోండి! కాని ఆ ఇంట్లో ఇరవయ్ ఎనిమిది గదులున్నయ్. ఒక్కో గదిలో ఒక్కొక్కళ్ళు కూర్చున్నా ఇంకా మిగిలి పోతయ్. అన్నట్టు మీకు జయ పెత్తల్లి జలజమ్మ వచ్చినట్టు చెప్పలేదు గదూ?"

"ఆవిడ అక్కడెక్కడో దూరదేశాన ఉండేదికదూ?"

"అవును. ఆమె జయ పెళ్ళికని ఇప్పటికి రెండువారాల ముందే వచ్చి, ఆ ఇంట్లోతిష్ట వేసింది."

ఇద్దరూ నవ్వుకున్నారు పెద్దగా.

"ఆ ఇంట్లో నౌకరుగా గత పదేళ్లనుంచీ ఉంటున్న కామమ్మ మీకు తెలుసనుకుంటాను?" సుందరం అడిగాడు ఈ దఫా.

"అవును తెలుసు. జయ తల్లి చనిపోయేక ఈ కామమ్మే జయను కన్న తల్లిలా పెంచిందట. లక్ష్మణరావు ఆమె పేరిట ఒక యిల్లు గూడా కట్టించాడు గదూ?"

"నిజమే! అయినా కామమ్మ ఎక్కువగా పాలరాతి భవంతిలోనే ఉంటుంది. రాత్రిళ్ళు గుర్రపు బగ్గీలో ఆమెను ఇంటి దగ్గర దిగవిడిచి వస్తాడు బగ్గీతోలేవాడు."

గుర్రపు బగ్గీ మలుపు తిరిగింది. దూరంగా ఇళ్ళు కనబడుతూ ఉన్నయ్.

మహా సముద్రంలో చిన్న ద్వీపంలా, అంతపెద్ద, దట్టమైన అడవి మధ్య ఊరు కనుపించింది. అడవిలో చాలా ఎత్తయిన చెట్లు దట్టంగా ఉన్నయ్. మెడ విరుచుకునితలపైకెత్తితేగానీ వాటి శిఖరాగ్రాలు కనుపించటం లేదు.

అడవి మధ్యలో ఉన్న ఊరిలోకి ప్రవేశించింది బగ్గీ. ఈ

రోడ్లమీద కార్లయితే రెండు రోజుల్లో చెడిపోతాయ:
గుర్రపు బగ్గీని వాడుతున్నారల్లే ఉంది, అనుకున్నది మమత
చిన్న గుడిసెల మధ్య చిన్న డాబా కనుపించింది. "అది
అదే కామమ్మ ఇల్లు." అంటూ చూపించాడు సుందరం.

కేవలం ఒక పనిమనిషికి, ఆమె ఎంత నమ్మకమైనదే అయి
ఎన్నేళ్ల నుంచీ ఆ ఇంటికి సేవ చేస్తున్నాగానీ, పనిమని
అంత మంచి ఇల్లు కట్టించడం అబ్బురంగా తోచింది మమత

రోడ్డువెంట మిట్టపల్లాలను తప్పిస్తూ, అతి నేర్ప
నడుపుతున్నాడు సుందరం, బగ్గీని. దాన్ని బట్టి,
చుట్టుపట్ల ప్రతి అంగుళం మేరా అతడికి బాగా తె
ఉండాలనుకుంది ఆమె.

రోడ్డుకు పదిగజాల దూరంలో పెద్ద అగాధం ఉ
రోడ్డు వైపుగా మాత్రం రాతి స్తంభాలు పాతబడి ఉన్న
రాత్రివేళ చీకట్లో బండ్లు అగాధంలో పడకుండా. అగాధ
మరో ప్రక్క అడవి ఉంది. రెండుగజాల వెడల్పున, అగా
అంచునే చెట్ల ప్రక్కగా, కాలిబాట పోతున్నది. మరి మి
రెండు వైపులా అడవి ఆక్రమించుకుని ఉంది.

"ఆ కనుపించే అగాధం చూశారా? అదే పాలరాయి లక్ష
క్వారీ. ఇదివరలో అక్కడ పెద్దకొండ ఉండేది. పాలర
తవ్వకం మూలాన కొండ తరిగిపోయి, అగాధం ఏర్పడి
ఆ క్వారీ మీదనే లక్ష్మణరావు లక్షలు గడించాడు."

"అగాధంలో నీళ్లుగూడ ఉన్నాయి?"

"అవును. వానలకు నీళ్లు నిలుస్తయ్. ఆ చెరువు గ
లోతుగానే ఉంటుంది."

గుర్రపు బగ్గీ మరో మలుపు తిరిగి ఆగింది.

ఎదురుగా రెండంతస్తుల తెల్లని పాలరాతి భవనం ఉం

"చూడండి మిస్టర్ సుందరం. మనం ఇంత దూరం ాట్లాడుకుంటూ ప్రయాణించాంకదా? మాట వరసకైనా ్క్రసారి జయ ప్రస్తావన తేలేదు మీరు. నేనా పేరు ఎత్తితే ారు అదోలా బాధ పడుతున్నారు. మీ ప్రవర్తన నాకర్థం వటంలేదు."

"ఈ పాలరాతి భవంతిని చూస్తుంటే, ఇదోనివాస మంది లా కనుపించటం లేదు నా కంటికి. వెనుకటి పాదుషాలు ో చనిపోయిన తమ ఆప్తులకు నిర్మించిన సమాధిలా ూ? నా అనుమానం నిజమైై, దాని తాలూకు ఛాయలు ్పడే జయను ఆక్రమించుకున్నాయ్." ఏదో వేదాంతిలా ాట్లాడాడు సుందరం.

"ఏమిటీ? మీరేం మాట్లాడుతున్నారో నాకు ఒక్కముక్క ూడా అర్థం కావటం లేదు."

"ఇంట్లోకి వెళ్ళాక అన్నీ వాటంతటవే మీకు అర్థం అవు ు లెండి." సందరం చిరునవ్వు నవ్వాడు.

మమత బగ్గీలోంచి దిగింది. క్షణాల్లో ఆమె మనసు పోయింది. తనను రిసీవ్ చేసుకోవడానికి జయగూడా ్నుకు వస్తే బాగుండును అనుకుంది. కానీ ఆమెరాలేదు. ు బదులుగా వచ్చిన సుందరం కాబోయే తన భార్య గురించి మాటైనా మాట్లాడక పోవడం ఇంకా విడ్డూరంగా ంది. ఈ పాలరాతి సమాధిలాంటి భవనంలో తనకోసం ఎన్ని విడ్డూరాలు కాచుకుని ఉన్నాయో అనుకుంటూ లోంచి నడుచుకుంటూ ఇంట్లోకి అడుగుపెట్టింది ుత.

ఁమ్మంలోనే లక్ష్మణరావు ఎదురు పడ్డాడు ఆమెకు.

"ఏమ్మా. ప్రయాణం బాగానే గడిచిందా? మీ అమ్మా నాన్న కులాసాయేగా?" అంటూ కుశల ప్రశ్నలతో సాదారం ఆహ్వానించాడు.

లక్ష్మణరావు మంచి పొడగరి. పైగా కండలు దిరిగి ఎర్ర హుందాగా ఉంటాడు. తెల్లని గుబురు మీసాలు అతడి మిలిట సర్వీసుని గుర్తుకు తెస్తాయి.

హాల్లో సోఫాలో కూలబడింది మమత. లక్ష్మణర నౌకర్ని కేకేసి కూల్ డ్రింక్ తెప్పించి ఇచ్చాడు.

"లక్ష్మీ! ఇలారా!" అంటూ పిలిచాడు లక్ష్మణరావు.

మేడమెట్లు దిగుతూ ముప్పయ్యేళ్ల స్త్రీ కనుపించిం ఆమె అందంగా ఆకర్షణీయంగా ఉంది.

"ఈ అమ్మాయేనా మమత అంటే! ఏమిటో అమ మీ జయ గురించి మేం ఎంత తల్లడిల్లి పోతున్నామా!"

"వరలక్ష్మీ. అవన్నీ నిదానంగా మాట్లాడుకోవచ్చు. ము ఆ అమ్మాయి స్నానానికి ఏర్పాట్లు చూడు," లక్ష్మణ ఆమెకు అడ్డు తగిలాడు.

"అవునండీ! జయ తనే రాలేక పోయిందా స్టేషను ఈ కొత్త పెళ్లికొడుకు చూస్తే, ఆమె పేరు ఉచ్చరి టానికే సిగ్గుపడి పోయాడనుకోండి." అంది, పెట్టె, బెడ్డి మోసుకుని అప్పుడే లోపలకు వస్తున్న సుందరాన్ని చూపు

"ముందు నీవు స్నానం చేసిరా తల్లీ! ఆ విషయాలన్నీ తర్వాత మాట్లాడుకోవచ్చు!" లక్ష్మణరావు ముఖంలో వి రేఖలు అలుముకున్నయ్.

మమత మనసు కీడుని శంకించసాగింది. తను వస్తున్న తెలిస్తే చాలు, జయ, గేటు దగ్గరే ఎదురయి నానా హంగా చేసేది. అటువంటిది ఈ దఫా ఆమె అసలు కంటికే

డలేదు, ఇంట్లోకి వచ్చినాగాని.

"మామయ్యా! నేను వెళ్ళొస్తాను. మళ్ళీ కలుస్తానండీ."
ందరం, లక్ష్మణరావువద్దా' మమత వద్దా సెలవు తీసు
న్నాడు.

"హల్లో సుందరం. ఎప్పుడొచ్చావ్! అప్పుడే వెళ్ళిపోవటానికి
ర్లేదు. నీకోసం ఎంత సేపటినుంచి ఎదురు చూస్తున్నా
బసునా?" మేడ మెట్ల మీాదనుంచి చక చక, చిన్నపిల్లలా,
ుతూ మరో సుందరాంగి, సుందరం దగ్గరకు పరుగెత్తుకు
్చింది.

"సారీ పద్మినీ! నాకవతల చాల అర్జెంటు పనులున్నయ్!"
ందరం ముఖం నల్లగా మాడి పోయింది.

"నాకు తెలుసులే! నీ అర్జెంటు పని ఏమిటో! జయకోసం
కటమేగదా?"

"పద్మినీ! ఏమిటా అధిక ప్రసంగం!" లక్ష్మణరావు
ంచాడు.

పద్మిని మాటలకు మమతకు మతిపోయినంత పనయింది.
ును వెదకటమా? ఆమె ఎక్కడకు వెళ్ళింది. ఆమెకు
యింది? అయితే ఇంతకూ జయ ఇంట్లో లేదన్నమాట!
పోతే క్షణాలమీాద తనముందుకు వచ్చి వాలి ఉండేదికదా?
సుందరం వెళ్ళిపోయాడు చడీ చప్పుడు లేకుండానే.

"ఈ అమ్మాయి పద్మిని, ఇందాక నిన్ను పలకరించింది నా
్య వరలక్ష్మి, పద్మిని నాభార్య చెల్లెలు, అడుగో, ఆ మూల
్లో కూర్చుని చదువుకుంటున్న వాడు నా బావమరిది
ాజు. వరలక్ష్మిలో నాకు ఇదివరకే పరిచయం అయింది.
్ష మద్రాసు వెళ్ళినపుడు మేమిద్దరం ఒక నిర్ణయానికి
ం, అప్పటికప్పుడే పెళ్ళి చేసుకోవటం జరిగిపోయింది."

శాంతపడిన లక్ష్మణరావు నిదానంగా చెప్పాడు.

"అలాగా? ఇన్నాళ్ళూ ఈ ఇంట్లో జయ ఒక్కతే బిక్కు బిక్కుమంటూ ఉండేది. ఇప్పుడామెకు ఆడతోడు దొరికిందన్న మాట?" మమత చిరునవ్వుతో అంది.

లక్ష్మణరావు ఊరట చెందాడు, ఆమె మాటలకు. ఈ వయసులో తను వివాహం చేసుకున్నందుకు, ఆఖరుకు ఇంటికి వచ్చిన అతిథి మమత గూడ దుయ్యబడుతుందేమో అని ఇంతదాకా కుతకుతలాడి పోతున్నాడు.

"పద్మినీ! అమ్మాయికి పైన జయ రూమ్‌లోనే బస ఏర్పాటు చేయి." అన్నాడు లక్ష్మణరావు పద్మిని నుద్దేశించి.

4

పద్మిని వెంట మమత మేడ మెట్లెక్కి పైకి వెళ్ళింది. పద్మిని అందంగానూ, ఆకర్షణీయంగానూ ఉంది. ఆమె సుందరాన్ని పెళ్లి చేసుకోవాలని ఉబలాట పడుతున్నదేమో. అయినా సుందరానికి జయతో నిశ్చితార్థం అయిందని తెలిసి గూడా అతనిపై ఆశ పెట్టుకోవటమేనా?

జయ వివాహమాడబోయే వ్యక్తితో, ఆమె కళ్ళెదుటే ఈ పద్మిని ప్రేమ వ్యవహారం మొదలెట్టి ఉంటుంది. అసలే ఆమె ప్రాణ ప్రదంగా చూసుకునే తండ్రి సైతం, కన్న కూతురి పెళ్లికంటె ముందుగా తను జీవితంలో మరోసారి పెళ్లి కొడుకై, తన కొత్త సంసారాన్ని వెంటబెట్టుకుని మరీవచ్చాడు. ఆ దుఃఖంతోనే కుమిలిపోయే జయకు ఈ పద్మిని చేష్టలు రోకటి పోటులా బాధించి ఉంటుంది. దాంతో ఆమె ఆత్మ హత్యకు తల పడిందా? లేక మతిస్థిమితం కోల్పోయి ఈ అడవిలో దిక్కు తెన్ను తోచక బాధ పడుతోందా?

"సుస్వాగతం మమతగారూ. ఈ పాలరాతి సమాధిలాంటి

ఈ భవంతిలోకి మీారు రావటం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఎండలో పోయే ప్రయాణికుడిపై తొలకరి జల్లు పడ్డట్టు హాయిగా తోస్తోంది మీారాక '' పలికాడు అప్పుడే పైకి వచ్చిన నాగరాజు.

''ఒరేయ్! నీ పైత్యపు కవిత్వం ఇక్కడ కట్టిపెట్టు! ముందు బయటకు పోతావా? బావని పిలవనా?'' అంతలోనే పద్మిని సీరియస్‌గా అయి పోవడం చూసిన మమత ఆశ్చర్య పడింది.

ఈ పద్మినికి కోపతాపాలుఎక్కువలా ఉన్నాయే! కాకపోతే అంతలోనే అసూయ, అంతలోనే కోపాన్ని ప్రదర్శిస్తున్నది. సుందరాన్ని తనవాడిగా చేసుకోవాలనే అహంతో ఈ వయ్యారి పద్మిని, తన స్నేహితురాలు జయకు ఏదైనా ఆపద తలపెట్ట లేదుకదా!

''పైత్యపు కవిత్వంకాక నీవు సుందరానికి అప్పగించినట్టుగా ప్రేమ పాటాలు అప్పజెప్పనా?'' నాగరాజు వెటకారంచేశాడు.

ఏది ఏమయినా సొంత అన్నా చెల్లెళ్ళు అలా పోరాడుకోవడం మమతకు సుతరామూ నచ్చలేదు.

పద్మిని కొంత తగ్గింది. ''చూడు నాగరాజూ! నా కోసం కాకపోయినా, మన అతిధి మమత గురించైనా, ఇక్కడనుంచి వెళ్ళిపో!'' అన్నది.

''అలా అన్నావ్ బాగుంది! మమతగారు మనల్ని అపార్థం చేసుకోకూడదనే వెళ్తున్నాను నేను! మమతగారూ! మా మాట లు కటువుగా ఉంటయ్. కాని మేం అంత కటినులంకాము.. మీారే చూస్తారుగా! స్నేహానికి ప్రాణం ఇచ్చే తత్వం మాది! నాగరాజు బయటకు వెళ్ళి పోయాడు.

''ఏమిటోనండీ మమతగారూ! ఈ అడవిలో మేమే బాధ

పడుతుంటే మీరుగూడ వచ్చారు. అడవిలో మృగాలుండవల సిందేకాని, మనుషులు నివసించలేరు. పట్నవాసాలకు అలవాటు పడిన వారు అసలే ఉండలేరు.'' పద్మిని విసుగ్గా చెప్పింది.

మమత చిరునవ్వులతో ఊ కొట్టింది. తను డ్రెస్ మార్చు కోవాలి. ఈమె వెళ్లిపోయేలా కనుపించటంలేదు. తనున్న పోర్షన్‌వంక చూసింది.

అందులో డ్రాయింగ్ రూమ్, బెడ్‌రూమ్ రెండున్నయ్. చాలా విశాలంగా ఉన్నయ్. డ్రాయింగ్ రూమ్‌లో రెండు సోఫాలు, మధ్యగా టీపాయ్, ఒక ప్రక్కగా పెద్ద బీరువా, బహుశా జయ గుడ్డలదై ఉంటుంది, ఉన్నాయి. ఇంకా స్టాండ్ మీద జయ రెండురోజుల క్రితం విడిచిన చీరలు అలాగే పడి ఉన్నాయ్.

''ఏమిటా ఈ అమ్మాయి ఉన్నమాట ఉన్నట్టుగానే ముఖానే కుండ బద్దలు కొట్టినట్టుగా చెబుతోంది అని ఆశ్చర్య పడుతున్నారా? నా తత్వమే అంత. అంతేకాదు. నేనేది అనుకుంటే అది జరుపుకుతీరతాను. సరిగా జయది నాకు వ్యతిరేకమైన తత్వం అనుకుంటాను!''

''అఫ్‌కోర్స్! జయ మీ అంత ముక్కుకు సూటిగా మాట్లాడలేదు. పద్మినీ! నేనొకటి అడుగుతాను. నిజం చెబుతావా?'' మమత లాలనగా అడిగింది. ఆమె హృదయం జయ గురించి నిజాన్ని తెలుసుకోవటానికి ఆరాటపడుతోంది.

''అడగండి! నాకు తెలిసినదైతే తప్పక చెబుతాను!''

''జయ నన్ను ఉన్న పళాన రమ్మనమని ఉత్తరం రాసింది. తీరా నేను వచ్చాక ఆమె కనుపించలేదు. ఆమె ఏమయింది? ఎక్కడకు వెళ్లింది?''

పద్మిని ఒక్కసారి నిట్టూర్చింది. ''ఈ రహస్యం బయ

టకు పొక్కరాదని మా బావ లక్ష్మణరావు కట్టడి చేశాడు. నేను చెప్పానని మాత్రం మీరు వెల్లడి కానీయద్దు. లక్ష్మణరావు తన నోటంట చెప్పేదాక, మీకే విషయం తెలియనట్టే ఉండాలి. సరేనా?''

''అలాగే! మాట ఇస్తున్నాను సరా? ఆమెను కలుసుకోవాలని నాకు ఆత్రుతగా ఉంది.''

''జయను ఇక ఎన్నటికీ మీరు కలుసుకోలేరు?''

''అంటే?'' మమత నోరు తెరుచుకుని ఉండిపోయింది.

''ఆమె ఈ ఇల్లు వదలి వెళ్లిపోయింది, ఎవరికీ చెప్పకుండా. ఎక్కడికి వెళ్లిందో తెలీదు. లక్ష్మణరావు ఇరవయి మంది మనుషుల్ని పంపాడు అన్ని వైపులకూ, ఆమెను వెదికేటందుకు! రెండో రోజు గడుస్తున్నా ఆమె జాడ ఇంతవరకు తెలీలేదు. బహుశా చచ్చిపోయిందేమో అని నా అనుమానం!''

పద్మిని చెప్పిన మాటలకు మమత నెత్తిన పిడుగు పడినట్టయింది.

5

స్నానం పూర్తి చేసుకుని మమత డైనింగ్ హాల్లోకి వెళ్లింది. ఆమె ముదురు నీలం రంగులో జపాన్ నైలెక్స్ చీర కట్టుకుంది. జయ, మమత ఇద్దరూ అదే రకం చీరలు కొనుకున్నారు, క్రితంసారి సిటీకి వెళ్లినప్పుడు.

డైనింగ్ టేబుల్ చుట్టూ అప్పటికే లక్ష్మణరావు, నాగరాజు, పద్మినీ కూర్చుని ఉన్నారు. వరలక్ష్మి టేబుల్ మీద అన్నీ అమరుస్తున్నది. అక్కడ మరో కొత్త వ్యక్తి కనుపించింది మమతకు. ఆమె జలజమ్మ. జయ పినతల్లి. మమతను నీలం చీరలో చూస్తూనే ''అమ్మా! జయా! వచ్చావా తల్లీ?'' అని అరిచింది ఆమె.

"జలజమ్మా! ఈ అమ్మాయి జయ కాదు! మమత! ఇ
జయ క్లాస్‌మేట్!" లక్ష్మణరావు విచారంగా అన్నాడు.

"ఏమిటీ? మన జయకాదూ? అచ్చం అలానే ఉంటే
అయితే మన జయ ఇక మనకు దక్కనట్టేనా?" అంట
కండ్ల నీరు ఒత్తుకుంది జలజమ్మ.

"మన ఇంటికి వచ్చిన అతిథికి కన్నీటితో స్వాగతం చెప్ప
భావ్యంకాదు!" లక్ష్మణరావు జోక్యం చేసుకున్నాడు.

"ఏది భావ్యం అవునో, ఏది కాదో నాకు చెబుతున్నా
లక్ష్మణా! ఒక ప్రక్క, కూతురు జాడ తెలియకుండాపోతే, నీ
నింపాదిగా విందులు ఆరగిస్తున్నావా? చూడమ్మా మమ
నీవు ఎవరికోసం వచ్చావో వారు లేరిక్కడ! నీవు వచ్చినదా
వెళ్లవచ్చు!" అంది జలజమ్మ.

"ఏవమ్మోయ్! ఆమె ఈ ఇంటికి అతిథిగా ఎన్నాళ్లయి
ఉంటుంది. వెళ్లమని చెప్పటానికి నీవెవరివి?" ఈ ద
వరలక్ష్మి, జలజమ్మను కసరింది.

"నేనెవర్నా? దారుణంగా హత్యచేయబడిన జయ పినతల్లి
జయకు నిశ్చయమైన వరుడ్ని నీ చెల్లెలికి అంటగట్టాల
నీవూ, నీ చెల్లెలూ, నీ తమ్ముడూ కలిసి చేసిన కుట్ర కద
ఇదంతా?" జలజమ్మ పిడికిళ్లు బిగించి, పళ్లు కొరుకుత
అంది.

"అబ్బబ్బ! నీవు ఆడదానివి కాదు! బ్రహ్మరాక్షసివి. నీ
వచ్చిన మరునాటినుంచీ ఈ కొంపలో శాంతి కరువైపోయిం
అసలు నీవు ఎందుకు వచ్చినట్టూ? పెళ్లిగురించి రెండునె
ముందే వచ్చి తిష్ట వేసుకున్నావ్! ఆ తర్వాత జయ మా
మయింది. ఈ అనర్థాలన్నిటికీ నీవే కారణం! ఇక నోరెత
వంటే తలకాయ చితక్కొడతాను." లక్ష్మణరావు గర్జించాడ

0

అతడికి అంతకోపం రాగా ఎన్నడూ చూడలేదు మమత. ా మామూలుగా శాంతంగా ఉండే మనిషి, అంతగా కోపగించు ంటున్నాడంటే, ఎంతో విచారంలో ఉండి ఉంటాడనుకుంది మమత.

డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్న వాళ్ళ ముఖాలన్నీ చార గ్రస్తంగా ఉన్నయ్.అసలే జయ జాడతెలియక అందరూ ాధ పడుతుంటే, ఈ జలజమ్మ మాటలు శూలాల్లాగ చ్చుకుంటున్నయ్.

"మా ఇంట్లో పనిచేసే కామమ్మ తెలుసుగదూ నీకు?" క్ష్మణరావు మమత వంక చూస్తూ అడిగాడు.

"తెలియకేం? గత పదేళ్లనుంచీ ఇక్కడ నమ్మకంగా చేస్తు ది కదూ? జయను సాకింది ఆమే గదా?"

"అవును! ఆమెకు జ్వరంగా ఉంటే చూసిరావటానికి ళ్ళింది జయ. వాళ్లింట్లో సాయంత్రం దాకా ఉండి, ొద్దుగూకే వేళకు ఇంటికి మరలిందట. దగ్గరదోవఅని, లరాతి క్వారీ ప్రక్కగా, అదే అగాధం లేదూ, నీవు వచ్చే వలో, ఆ దోవన బయలు దేరిందని కామమ్మ చెప్పింది. ఆ ోవ వెంట వెళ్లవద్దని కామమ్మగూడ వారించిందట. అంతే! య ఇంటికి రాలేదు ఎటు వెళ్లిందీ తెలియలేదు."

"క్వారీ అగాధంలో పడిపోయిందేమో వెదికారా!?" మమత డిగింది.

"అక్కడా వెదికించాం! నీళ్లల్లో బోటువేసుకుని మరీ, గాధంలోని నీళ్లంతా కలయబెట్టి మరీ వెదికారు. బెస్త ళ్లను పిలిపించి, నీళ్ల అడుగున గూడా వెతికించాం! జయ ాడ తెలియలేదు! నా కన్నతల్లి ఎక్కడుందో? ఎన్ని అవస్థలు ...ో!"

"ఒకవేళ నాకోసం బయలుదేరిందేమో? రైల్వేస్టేషన
ఆమె అటుగా వచ్చిందేమో వాకబు చేశారా?"

"అదీ అడిగి చూశాం! ఆమె ఆ చాయలకే రాలేదనిచెప్పార
నాగరాజు అందుకుని బదులు చెప్పాడు.

(

తెల్లవారుతూనే తలుపు తట్టారెవరో. అప్పుడే నిద్రలేచి
మమత లేచి వెళ్ళి తలుపు తీసింది.

గుమ్మంలో కాఫీ ట్రే పుచ్చుకొని వరలక్ష్మి నిలబడిఉంది.

"అయ్యో! మీరే వచ్చారా? నేనే క్రిందకు వచ్చేదా
గదా?" అంది మమత నొచ్చుకుంటూ.

"ఫరవాలేదులేమ్మా! నేను కాఫీ తెచ్చాను గదా! ఈ తడవ
త్రాగేయ్, అదీగాక జయ ఉన్నన్ని రోజులూ నేను ఈ గదిలో
వచ్చిన పాపాన పోలేదు, కాదు! కాదు! జయ నన్ను రానీయలేద
ఈ రకంగానన్నా ఆమె గది చూస్తాను." అంది ఆమె.

ఎంతైనా వరలక్ష్మిని అంతగా జయ బాధించినట్లు తెలి
మమత బాధ పడింది, కాఫీ త్రాగాక ట్రే తీసుకుని వరలక్ష్మి
వెళ్ళి పోయింది.

మమత బాతురూమ్‌లోకి వెళ్ళి పళ్ళు తోముకుని, ముఖ
కడుక్కొని, మళ్ళీ బెడ్‌మీద వాలి పోయింది బద్ధకంగా.

తను వచ్చి గూడా ఒకరోజు గడిచింది. జయ జాడ తె
యలేదు. కనీసం ఆమె ఇంట్లోంచి పారిపోవాల్సినంత బా
ఎందుకు కలిగిందో? తనకు నెలకు రెండుసార్లన్నా ఉత్తరా
రాసేది. ఆ ఉత్తరాల్లో అన్నా, తనకు ఫలానా కష్ట
వచ్చిందని మాట వరసకైనా రాయలేదే?

ఆమె మాయం అవటానికి ఎవరు కారకులై ఉంటారు
మొదటి కారణం లక్ష్మణరావు అవచ్చు. కుమార్తె వివాహ

యేదాకానన్నా అతడు తన వివాహం వాయిదా వేసుకుని
ండాల్సింది. చెప్పా చెయ్యకుండా, తన కంటికి నచ్చిన స్త్రీని
వాహమాడి, నేరుగా ఇంటికి తెచ్చుకోవటం, జయకు తీరని
ఃఖాన్ని కలిగించి ఉంటుంది.

ఆ దు:ఖంతో ఆమె ఇంటికి దూరమై పోయి, తనగురించి
ండి కుమిలి పోతుంటే తద్వారా తన కసి తీరిందని సంతో
స్తూ ఉంటుందా?

కొత్తగా ఇంటికి వచ్చిన వరలక్ష్మి పాత్ర ఎంతవరకుంది,
య అదృశ్యమవటంలో. ఎంతైనా ఆమె సవతి తల్లి. జయ
లన పోషణ చేసే బాధ్యత ఆమెదే! జయను హత్యచేసి, ఆ
నంలో తన చెల్లెలు పద్మినిని కూర్చోబెట్టాలనీ పద్మినికి
ందరంతో పెళ్లి చెయ్యాలనీ వరలక్ష్మి ఈ పనికి పాల్పడిందా?

పద్మిని స్వతహాగా గిల్లి కజ్జాలు పెట్టుకునే స్వభావం
ది. ఆమె ఏది కోరితే అది నెరవేర్చుకొనే తత్వం ఆమెది.
ండమీద కోతి కావాలన్నా తెచ్చి పెట్టాల్సిందే! ఆమెను
య వివాహమాడబోయే సుందరం ఆకర్షించాడు. అతడ్నే
నూ పెళ్లి చేసుకోవాలని కోరిందా?

అదే గనుక నిజమయితే ఆమె జయను హత్య చేసేందు
యినా వెనకాడదు? మరి ఈ పని ఆమె ఒక్కదానివల్ల అవదు.
ందుకు సుందరంగాడ పద్మినితో సహకరించాడా!

లక్ష్మణరావు, వరలక్ష్మి, నాగరాజు, సుందరం, పద్మిని
రంతా జయ మరణానికి కారకులే. అయితే జయ చని
యిందనటానికి ఇంకా ఏ ఆధారమూ దొరకలేదు కనుక
కా ఆమె బ్రతికున్నదనే అనుకోవాలి.

పద్మిని, జయ పినతల్లి జలజమ్మ, వీరిద్దరూ జయ చని
యిందని రూఢిగా చెబుతున్నారు. వీరికేమైనా జయ

అంతర్ధానంలోని రహస్యం తెలుసునా?

ఈ విషయమై పద్మినిని అడిగినా ఆమె నిజం చెబుతు దన్న ఆశలేదు. జలజమ్మను వాగిస్తే ఏమైనా కొంత సమ చారం బయటపడవచ్చు.

మమత మేడ మెట్లు దిగి డ్రాయింగ్ హాల్లోకి అడు పెట్టింది. సోఫాలో కూర్చుని నాగరాజు ఇంగ్లీషు పేప చదువుతున్నాడు. మరో సోఫాలో జలజమ్మ తెలుగు ది ప్రతిక చదువుతోంది.

"శ్రీ కాకుళంలో నక్సలైట్లచే ఇద్దరు గ్రామస్థుల వ కడపజిల్లాలోని ముఠా తగాదాలవల్ల, రెండువర్గాలలో ఆరుగు మరణం! చీ! చీ! ప్రొద్దున్నే లేచి పేపరు చదివినంత బు తక్కువ పనిలేదు. అన్నీ హత్యలూ, మరణాలే తప్ప వీళ్ల మరో వార్తే దొరకదేమో!" పైకి పెద్దగా గొణక్కుం జలజమ్మ.

"జయ విషయం ఏమైనా తెలిసిందా?" మమత ఆ ర్ద్గా అడిగింది.

జలజమ్మ పేపర్లోంచి తలపైకెత్తి చూసింది." ఇం ఎక్కడి జయ తల్లీ! ఇదిగో ఈ పేపర్లో మరణ వార్తల మ రేపో, మాపో ఆమె పేరూ కనబడక తప్పదు."

"మీరు పదే పదే అలా అనటం నాకు బాగోలేదు. జం నా క్లాస్‌మేటే కాదు. నా ప్రాణ స్నేహితురాలు." మమ విసుగ్గా అంది.

" ఆ విషయం నాకు తెలుసు! కాని నీవు వచ్చింది జం కోసం! ఆమె ఇక లేదు. కనుక నీవు ఇక్కడ ఉండటం వృథ ఎంత త్వరగా తిరుగు ప్రయాణం కడితే అంత మంచిది!"

మమతకు కోపం ముంచుకువచ్చింది. "చూడు జలజమ్మా

ను ఇప్పటోన్లో చస్తే కదలను! జయ ఆచూకీ తెలియాలి! ప్పుడు గానీ నేను వెళ్లను. ఏం నాగరాజూ! మీ బావగారు క్కడికో వెళ్లినట్టున్నారు?''

అంతవరకూ వారిద్దరి సంభాషణతో తనకే మాత్రం ంబంధం లేనట్టుగా ఊరుకున్న నాగరాజు తలపైకెత్తి మమత ంక చూశాడు.

''మా బావ సంగతేనా అడుగుతూంది! అడవి మధ్యలో ున్న కార్చిచ్చుకు రగులుకుని, అందులో ఎవరో స్త్రీ చిక్కు ని చనిపోయిందని వార్త వస్తే, లక్ష్మణరావు, సుందరం ద్దరూ వెళ్లారు అక్కడకు!'' చావు కబురు చల్లగా చెప్పాడు గరాజు.

''భగవాన్! ఆమె జయ కాకూడదనే నా ప్రార్థన!'' మత బాధగా అంది.

,

''ఏమిటో! ఎవర్ని చూసినా ఏమీ చెప్పరు. జయ ఆచూకీ తవరకూ తెలీలేదు. ఆమె కేమయిందో ఏమో!'' సోఫాలో ాలబడుతూ అంది మమత.

''మా కందరికీ ఆ విషయమే హృదయాన్ని కోసివేస్తున్నది. బాధను బయటకు వ్యక్తం చేయలేక, ఎవరికివారు మౌనంగా ాస్తూ లోలోపలే కుమిలి పోతున్నాం!'' నాగరాజు నిదానంగా న్నాడు.

''ఈ నాడు ఇంతమంది పడిన ఆ వేదనను నా చిట్టి తల్లి ్రతే అన్నిరోజులు భరించి ఉంటుంది!'' జలజమ్మ, పాయింటు ొరికిన ప్లీడరులా అంది.

''జయ ప్రవర్తన ముందు, మాకు కొంత కష్టం కలి దినా, ఆమెతో సర్దుకు పోవటానికి అలవాటు చేసుకున్నాం.

అయినా ఆమె మాలో తప్పులు వెదికి, ఏదో నెపంతో సా స్తూనే ఉంది. పద్మినితో అయితే కాట్లకుక్కల్లా పోట్లా కునేవారు. తన తండ్రి చేసిన పనికి ఆమె మాపై ప్ర కారాన్ని తీర్చుకున్నదేమో అని నా అనుమానం. అయినా ఆమెన మేం సహించాం. అంతకంతకూ ఆమెకు తండ్రిపై ద్వేష ఎక్కువై ఈ ఇంట్లో ఉండడం ఇష్టం లేక పారిపోయిందని న అనుమానం. కాని ఈ అడవి ప్రాంతం అందమైన అమ్మా యిలు పారిపోయేందుకు అనువైనది కాకపోగా, మరిం ప్రమాదకరమైనది. పులులూ, ఎలుగుబంట్లూ, విష సర్పాలూ మాన ప్రాణాల్ని రెంటినీ హరించే మోటు మనుష్యులు వీళ్లతో అడుగడుగునా ఆపదలే!"

"అయితే ఆమె ఈ పాటికి ప్రాణాలు కోల్పోయి ఉంటుందా?" మమత విచారంగా అడిగింది.

"అదీ చెప్పలేం! ఆమె అడవిలో చనిపోయిఉంటే ఆ ప్ర శంలో ఆకాశంలో గద్దలు ఎగురుతూ ఉంటయ్. ఆమె శవ కంటబడేదాకా చనిపోయిందని నమ్మటానికి వీల్లేదు."

"నాగరాజూ! జయను వెదకటానికి నీవు వెళ్లలేదేం?" మమత అనుమానంగా చూసింది.

నాగరాజ నవ్వాడు. "మేం ఇక్కడకు వచ్చి ఎన్నోరోజులు కాలేదు. ఈ అడవి ప్రాంతం నాకు కొత్త. అడవిలో నేనెక్క డన్నా తప్పి పోయానంటే, నాకోసం గూడ మరో జట్టు వె కాల్సి ఉంటుంది"

జలజమ్మ పేపరు సోఫాలో పారేసి ఇంట్లోకి వెళ్లిపోయింది

"ఈవిడ వాలకం చూస్తుంటే నాకు ఒళ్లు మండుతోంది జయ చచ్చిపోయిందని నొక్కి మరీ చెబుతుంది." అంది మమత

"సరేలే! ఆమె ఈ ఇంట్లో అడుగు పెట్టిన రోజుయి

మ్మల్నందర్నీ హంతకులూ, దోపిడీ దొంగల్లా చూసింది. ా మాటలంది. తన బావ లక్ష్మణరావుకి మందోమాకోపెట్టి పరచుకుని, జయకు అన్యాయం చేశామని అరిచింది. క్రమేపీ ం ఆవిడ మాటల్ని లక్ష్య పెట్టటం మానేశాం."

అంతలోనే వాకిట్లోకి గుర్రపు బగ్గీ వచ్చి ఆగింది. బగ్గీ ంచి లక్ష్మణరావు దిగి లోపలకు వచ్చాడు, అతడేం వార్త చ్చాడో అని అందరూ అతడి ముఖం వంకే ఆతృతగా స్తున్నారు.

"అడవిలో కార్చిచ్చు మంటల్లో చనిపోయిన స్త్రీ మన ుకాదు! మరెవరో స్త్రీ!" జేబుగుడ్డతో ముఖం మీద ంట తుడుచుకుంటూ చెప్పాడు లక్ష్మణరావు.

"హమ్మయ్యా! ఏ చెడ్డ వార్త వినవలసి వస్తుందో అని ు ఇందాకటి నుంచి బాధ పడుతున్నాను." వరలక్ష్మి తేలికగా ట్టూర్చింది.

రాత్రయింది, అందరి ముఖాల్ని విచారం పులుముకుంది. ికి వారు మౌనంగా, లోలోపలే బాధ పడుతూ బెడ్‌మీద పోయారు.

మమత తన గదిలోకివెళ్ళి తలుపుమూసి గడియపెట్టింది. గదిలో కొవ్వొత్తి వెలుగుతోంది. బాతురూమ్‌లోకి వెళ్ళొచ్చి మీద వాలిపోయింది.

ఆమెకు లైట్లు ఆర్పేసి నిద్రపోయే అలవాటు. కొవ్వొత్తి ుగు కొంచెమే అయినా, ఆమెకు చికాకు వేసింది. మళ్లీ లేచి వ్వొత్తిని ఆర్పేసింది. అవసరమైతే మళ్ళీ వెంటనే వెలిగించ ికి అగ్గిపెట్టెను అందుబాటుగా ఉండే చోట ఉంచింది.

అర్ధరాత్రి వేళ ఆమెకు ఏదో అడుగుల చప్పుడు వినిపించి,

నిద్రా భంగమైంది. చుట్టూ చీకటి, కళ్ళు నులుముకుని అలకిడి విన వచ్చిన వేపు చూసింది. ఆమె గుండె జల్లుమన్నది.

జయ గుడ్డల బీరువా ప్రక్కగా నల్లని ఆకారం నిలబడి ఉంది. ఆ ఆకారం చేతులకు గాజులున్నయ్. దాన్ని బట్టి ఆ వ్యక్తి స్త్రీ అయి ఉంటుందనుకుంది. మమత.

"ఎవరది? వరలక్ష్మి? నువ్వేనా?" అని అరిచింది భయంతో అవతలి వేపునుంచి జవాబు రాలేదు.

ఒక వేళ జయగాని వచ్చిందా అని ఆలోచన కలిగింది ఆమెను "జయా! నువ్వేనా అది! "అంటూ సంతోషంగా అంది.

కానీ ఆ ఆకారం ఉలకలేదు, పలకలేదు.

కొవ్వొత్తి వెలిగిద్దామని అగ్గిపెట్టెకోసం తడిమింది. సమయానికి, భయంలో అదీ చేతికి దొరకలేదు. అగ్గిపెట్టె కోసం వెతుకులాటలో మమత ఆ ఆకారం నుంచి దృష్టి మరల్చింది. తల ఇటు తిప్పి, మరోసారి వెదికింది అగ్గిపెట్టెకోసం.

అగ్గిపెట్టె దొరకపుచ్చుకుని, అగ్గిపుల్ల గీసి, క్యాండిల్ వెలిగించింది. మళ్ళీ ఇటు తిరిగి చూసేసరికి ఆ ఆకారంలేదు.

మమత బెడ్‌మీదనుంచి లేచితలుపు దగ్గరకువెళ్ళింది. తను వేసిన గడియ వేసినట్టే ఉంది. అయితే మరి ఆమె ఎలా వచ్చింది? మళ్ళీ ఎలామాయ మయింది?

ఆమె దయ్యమేమో? కానేకాదు. ఆమె ఆకారాన్ని, అడుగుల సవ్వడిని తను ప్రత్యక్షంగా చూసింది, విన్నది. అయితే ఆమె ఎటు వెళ్ళింది? కిటికిలోంచి బయటకు గాలిలో తేలిపోయిందా ఆ ఆకారం కిటికీ వేపుకు వెళ్ళనే లేదు.

ఆ ఆకారం బీరువా ప్రక్కగా వెళ్ళటం తనకుశీలగా గుర్తు. కానీ, బీరువావెనుకగా రహస్యమార్గం ఏదన్నా ఉందా?

బీరువా హేండిల్ త్రిప్పితెరిచి చూసింది. లోపల జయ

చీరలూ, జాకెట్లూ, అండర్‌వేర్‌లూ అన్నీ పొందికగా మడతలు పెట్టి ఉన్నయ్. బీరువా లోపల పరీక్షగా వెదకి చూసింది. కాని అందులో ఆమెకు ఎలాంటి రహస్యద్వారమూ కనపడలేదు.

బీరువాపై అరలో జయ పెండ్లి చీర, జాకెట్టూ కనుపించి నయి. అవి చాలా విలువైనవని గ్రహించింది మమత. చీర ఒక్కటే రెండు వేలరూపాయలని లక్ష్మణరావు చెప్పినట్టు గుర్తు. బంగారు రంగులో వెండినేతగలది ఆ చీర. దానిమీద అతి రమ్యంగా ఎంబ్రాయిడరీ ఉంది. జాకెట్‌గూడ అదే రంగులో ఉంది. దానిమీద అక్కడక్కడా వూలూ, లతలూకుట్టి ఉన్నయ్.

ఈ డ్రెస్ ధరిస్తే జయ అందం చూడటానికి రెండుకళ్ళు చాలవు. ఆ శుభక్షణాల కోసం సుందరం ఎంత తపించిపోయి ఉంటాడో?

బీరువా మూసేసి, మళ్ళీ బెడ్‌మీద వాలిపోయింది. అసలా ఆకారం తన గదిలోకి ఎలా రాగలిగింది? తనకు కనిపించటంలో ఆమె ఉద్దేశ్యం ఏమయి ఉంటుంది? తనకు అపకారం తలపెట్ట టానికిగాను వచ్చిఉంటే, తను నిద్రపోతున్నప్పుడు సునాయా సంగా చంపివేసి ఉండచ్చునే? కనుక ఆమె తనకు అపకారంచేసే ఉద్దేశ్యంతో రాలేదు! బహుశా తనను, రానున్న ప్రమాదాల గురించి హెచ్చరించటానికి వచ్చిందేమో!

లేక ఇదంతా పద్మిని తనను భయపెట్టటానికి పన్నిన పన్నా గమా? ఆ గడుసు పిండం ఎంతకైనా తగును? ఈ రకంగాతను జడుసుకొని, ఇక్కడనుంచి త్వరగా ప్రయాణమై తిరిగి వెళ్ళి పోవాలని ఆమె ఆకాంక్షిస్తున్నదేమో!

ఒకవేళ పద్మినికి సుందరంపై ప్రేమ కలిగిందేమో! కానీ అప్పటికే అతగాడితో జయ వివాహం నిశ్చయమైపోయింది.

ఇప్పుడు జయను తొలగిస్తే, సుందరాన్ని తనవాణ్ని చేసుకోవచ్చని ఆమె ఊహించి ఉండవచ్చు.

ఆ ఉద్దేశ్యంతోనే జయను హత్యచేసి, రెండోకంటికి తెలియకుండా మాయంచేసిందా? ఆమెకు తనేవిధంగా అడ్డు తగలలేదు తనపై ఆమెకక్షను తీర్చుకోవాల్సిన అవసరం ఏముంది? ఒకవేళ తను ఆమె హత్యానేరాన్ని వెదికి వెల్లడిస్తానని భయమా?

ఈ హత్యలు చేసేవారు ఎంతకైనా సమర్థులు. ఒకహత్యచేసే వరకే బెరుకుగా ఉంటారు. ఆ తర్వాత ఎంతవరకైనా తెగిస్తారు. మొదటి హత్యను కప్పిపుచ్చుకునేటందుకు మరోపది హత్యలైనా చేయటానికి వెనుకాడరు.

తన గదిలోకి ప్రవేశించిన ఆకారంగురించి ఇంట్లోవాళ్లకి చెప్పాలా, వద్దా? అన్న సంశయం కలిగింది మమతకు, ఒకవేళ ఇది తనను భయపెట్టటానికే గనుక అయితే, ఈఇంట్లో ఉన్న వ్యక్తుల్లో ఈ నాటకాన్ని ఆడిస్తుంటారు కనుక తను ప్రస్తుతానికి మవునంగా ఉంటే, రాత్రిజరిగిన సంఘటనకు తనెంతగా బెంబేలు పడిందీ' ఆ వ్యక్తి తనను తప్పక గమనించటానికి ప్రయత్నిస్తుంటాడు. వాణ్ని తను ఇట్టే పట్టేయవచ్చు.

తన తెలివికి మురిసిపోతూ బెడ్‌మీద వాలిపోయి గొంతు వరకూ దుప్పటి కప్పుకుంది మమత.

ఆమె వెలుగుతున్న కొవ్వొత్తి వంకే చూస్తూపడుకుంది. మళ్ళీ కొవొత్తిని ఆర్పే సాహసం ఆమెలో కొరవడింది.

9

గుర్రపు బగ్గీతోలుకుంటూ సుందరం వచ్చాడు. పద్మిని లోపలఎక్కడో ఉన్నట్టుంది. మమత సుందరాన్ని కలవటంకోసం వాకిట్లోకి వచ్చింది.

"లక్ష్మణరావుగారు లేరా?" సుందరం అడిగాడు, "లేరు!

ఎక్కడికో వెళ్లినట్టున్నారు! ఎందాకా మీ ప్రయాణం?"

"స్టేషనుదాకా వెళ్లాలి. ఫారెస్ట్ ఆఫీసర్ ఎవరో వస్తున్నాడట, తనిఖీకి. ఏం అలా అడిగారు?"

"మరేంలేదు! కామమ్మను ఒకసారి కలుసుకోవాలనుంది. జయ గురించి ఆమెనుంచి కొంత సమాచారం అడగాలని ఉంది. నన్నందాకా దిగడబెడతారా సుందరంగారూ!"

"అలాగే రండి! దానిదేముంది?"

నాగరాజుతో తను కామమ్మ ఇంటికి వెడుతున్నట్టుగా చెప్పి వచ్చి, బగ్గీలో ఎక్కి కూర్చుంది మమత.

గుర్రపు బగ్గీ సాగిపోయింది. అప్పుడు వాకిట్లోకి వచ్చిన పద్మిని కళ్లు వెళ్లిపోతున్న బగ్గీవంకా, అందులోని ఇద్దరువ్యక్తులవంకా కోపంగా చూసింది, ఆమె కళ్లల్లో నిప్పులు కురిసినయ్.

అగాధం ప్రక్కగాపోతూ గుర్రపుబగ్గీ చిన్నగోతిలో దిగబడి, కుదుపుతో మళ్ళీపైకెక్కింది.

మమత భయంగా "ఏమయింది?" అని అడిగింది.

సుందరంనవ్వాడు. "మరేంలేదు. నీ లాంటి అందమైన అమ్మాయిని ఎక్కించుకున్నందుకు ఆ గుర్రంకు గూడా ఈర్ష్య కలిగినట్టున్నాది!" అతడు చిలిపిగా చూశాడు ఆమె వంక.

మమత బుగ్గలు ఎరుపెక్కాయి సిగ్గుతో, అంతలోనే ఆమె, మనసులో మరో ఆలోచన మెదిలింది. సుందరం పద్మినితోగూడా ఇలానే పరాచకమాడాడా! జయ కళ్లదుటే! జయ గురించి అతడు ఒక్క మాటైనా మాట్లాడకపోవడం ఆమెకు మరీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

"సుందరం! నీవూ, జయాఏమైనా పోట్లాడుకున్నారా?"

"మేమిద్దరం ఎన్నడూ పోట్లాడుకుని ఎరగం!"

"ఆ భవంతిని నీవుబాగా ఎరుగుదువా సుందరం?"

"ఆ తెలుసు! "

"అందులో రహస్య ప్రదేశాలు అంటే నేలమాళిగలు ఏమైః ఉన్నాయా?"

"నాకు తెలిసినంతవరకూ లేవు. జయగూడా ఎన్నడూ చెః లేదు అలాంటివి ఉన్నట్టుగా."

"నిన్నరాత్రి నేను నాగది తలుపులు లోపల గడియ వేసుకు పడుకున్నాను. అర్ధరాత్రివేళ ఏదో ఆకృతి నాగదిలోకి వచ్చింది. నేను కొవ్వొత్తి వెలిగించే ప్రయత్నంలో ఉండగా ఆ ఆకృ మాయమయిపోయింది. వేసిన తలుపులు వేసినట్టే ఉన్నాం ఆమె నా గదిలోకి ఎలా రాగలిగింది?"

"ఆ ఆకృతి నీకేంఅపకారం తలపెట్టలేదుగదా"

"లేదు. నా అనుమానం, పద్మిని గానీ, జలజమ్మగానీ నన భయపెట్టేందుకు చేసిన పనేమో అని!"

"అవచ్చు! అన్నట్టు జలజమ్మ నిన్ను ఇంట్లోంచి వెళ్లిః మ్మని చెప్పిందట గదా?"

"అవును! జయ చనిపోయిందనీ, కనుక నన్ను తిరుగుప్రయా ణంకట్టమనీ చెప్పింది. కానీ నేను మొండిఘటాన్ని జయ ఆచూకీ తెలుసుకానిగానీ ఇక్కడనుంచి కదలను."

బగ్గీ ఊరి చివరగా వచ్చింది. సుందరం బగ్గీని ఆపాడ "అదుగో! అదే కామమ్మ ఇల్లు. ఆమెతో మాట్లాడి ప్రొద్దు గ్రుంకకముందే ఇంటికి తిరిగి వెళ్లు. అడ్డదోవకదా, త్వరగా వెళ్లవచ్చని, క్వారీప్రక్కనే వెళ్ళేదోవంట వెళ్లకు. కాస్త ఆలస్య అయినా రోడ్డమ్మటే వెళ్లు".

మమత సరేనని తలూపిందిదిగుతూ. గుర్రపు బగ్గీ ముందుక కదిలిపోయింది.

0

"ఎవరదీ! తలుపు తీసే ఉంది. నెట్టండి!" లోపల్నుంచి మమ్మ కంఠం వినిపించింది.

"నేను మమతను **కా**మమ్మా!" అంది మమత, లోపలకు వేశిస్తూ.

"ఓహో! జయ స్నేహితురాలివా? ఎప్పుడొచ్చావ్? ర్చోవమ్మా! నాలుగు రోజుల్నుంచి నాకు ఒకటే జ్వరం!"

"అలాగా! పాపం! ఒక్కదానివే ఉన్నట్టున్నావ్? నిన్ను సే టందుకు ఎవరూ లేరా?"

"గుర్రపుబగ్గీ కుర్రాడు పొద్దునా, రాత్రీ వచ్చి పథ్యం ఇచ్చి తున్నాడు."

"జయ గురించి తెలుసుకోవడానికి వచ్చాను." అంది మత.

"ఇంకెక్కడి జయ! ఆమె ఎప్పుడో చనిపోయి ఉంటుంది."

కామమ్మ గూడా జలజమ్మలా కటువుగా జయ మరణాన్ని రించి మాట్లాడడం మమతకు బాధ కలిగింది.

"ఏమిటో! నాకా పెద్దతనం వచ్చేసింది. ఒంటరిదాన్ని, న్నైనా ఎత్తుకు పోయాడు కాదు ఆ దేవుడు, పండంటి యను తనలో కలుపుకోకపోతే!"

పనిమనిషి ఇంట్లోకూడా అందమైన పేము కుర్చీలూ, జా బల్లా, వంట ఇంట్లో డైనింగ్ టేబులూ, ఇంకా అధు తనమైన ఫర్నిచర్ ఉండటం, మమతకు అనుమానం కలిగింది.

"అది సరే కామమ్మా! జయను ఆఖరి సారిగాచూసింది వేనట! నీ దగ్గర్నుంచి వెళ్ళిపోయేటప్పుడు ఆమె మామూలు నే ఉందా? లేక ఏమైనా బాధ పడుతున్నట్టుగా ఉందా?"

"ఆమె తండ్రి ఈ వయసులో పెళ్ళాడిన వైనంగురించి

చెప్పుకుని ఏడ్చింది. నేనే ఆమెను ఊరడించి పంపాను, నేను వద్దంటున్నా వినక, అగాధం వెంబడే దగ్గర దోవన బయలు దేరింది. అంతే! జయ ఆ తర్వాత కనరాలేదు.,,

"ఇంకా ఏం చెప్పింది?"

"అదే! ఆ వగలాడి తనతో క్షణ క్షణం పోట్లాడుతున్నట్టుగా చెప్పింది. ఆఖరుకు తను పెళ్ళాడబోయే సుందరాన్ని గూడ ఆమె తన వలలో వేసుకో జూస్తున్నదని చెప్పింది.!"

"ఎవరు? పద్మిని గురించేనా?"

"అవును! దాని పేరు పద్మినో, పిశాచమో! దాని అక్క జయ తండ్రిని లోబరుచుకుంటే, అది జయ కాబోయే భర్తను ఆకట్టుకుంటే, ఇక జయకు ఎవరు దిక్కు?"

"కాబట్టి నా అనుమానం నిజమే నన్నమాట! ఆ లక్ష్మణ రావు కుటుంబమే జయ మరణానికి బాధ్యులనే నా ఉద్దేశ్యం! సరేను కామమ్మా! ఇక నేవెళతాను" అంటూ మమత కూర్చున్న చోటు నుంచి లేచింది.

"చూడమ్మా!నేను లేవలేకుండా ఉన్నాను. స్టౌ వెలిగించి కాస్త కాఫీ కాచి నా గొంతులో పోస్తావా?" కామమ్మ దీనంగా అడిగింది.

పడమటి దిక్కున జారిపోతున్న సూర్యుడి గురించే మమత మరిచి పోయింది. ఆమెలో వరలక్ష్మి, పద్మినీల మీద కోపం రగులుకుంటోంది. ఆ కోపంలో సుందరం చేసిన హెచ్చరికను గూడ మరచింది.

కామమ్మకు కాఫీ కలిపిఇచ్చి, మమత ఆ ఇంట్లోనుంచి బయటపడే సరికి, పూర్తిగా ప్రొద్దుగూకింది.

ఆమెలో పద్మిని మీదా, వరలక్ష్మిమీదా కోపం అంతకంతకూ ఎక్కువ అవుతున్నది. ఆ వేశంలో ఆమె ఆలోచన లేకుండానే

దగ్గర త్రోవ, అడ్డ త్రోవ అయిన అగాధం ప్రక్కగా పోయే బాట వెంటనే నడుస్తున్నది.

దోవ వెంబడే నడచి అగాధం దగ్గరకు వచ్చేసరికి కనుచీకటి పడింది. దోవ కొత్త అవటంవలన అగాధం అంచుదాకా వెళ్లి మళ్ళీ సర్దుకుంది. ఒడ్డునే ఉన్న చెట్లకానుకుని నడవ సాగింది.

కాలిబాట ఎత్తయిన గుట్ట మీాదకు దారి తీసింది. ఒక ప్రక్కన జుట్టు విరబోసుకున్న దయ్యాల్లాగ గాలికి ఊగు లాడుతున్న చెట్లూ, మరో ప్రక్క తనను కబళించటానికి నోరు తెరుచుకుని వెంబడే భూతంలా, అగాధమైన అగడ్త! హత్యలు చేయటానికి ప్రపంచంలో ఇంతకన్న అనువైన ప్రదేశం ఎక్క డుంటుంది అనుకుంది మమత. రేపు ఒక బోర్డు తగిలిస్తే సరి, ఇక్కడ హత్యలు చేయుబడును' అని! తన ఆలోచనకు తనే నవ్వుకుంది మమత.

ఆ అగాధం ఒక మైలు వైశాల్యం ఉంటుందని ఆమె అంచెనా వేసింది. తను నడుస్తున్న గుట్ట మీాదనుంచి, అగాధం అడుగువరకూ వందగజాల లోతు తేలికగా ఉండొచ్చు.

జయ ఒకవేళ రాత్రిపూట ఈ దోవనే వచ్చినా ఆమె కాలు జారి అగాధంలో పడే అవకాశం ఉండి ఉండదు! ఎందుకంటే ఈ ఊరు ఆమె పుట్టి పెరిగిన దవటంవల్ల, ఇక్కడ ప్రదేశం ప్రతి అడుగూ ఆమెకు బాగా పరిచయుం అయి ఉంటుంది. అయితే ఆమెను వెనుకగా ఎవరైనా వచ్చి అగాధంలో త్రోసి వేశారా? లేక గట్టునే చంపివేసి, ఆమె మెడకు రాయి కట్టి అగాధంలోకి నెట్టేశారా? లేదా ఆమె, కావాలని ఆత్మహత్య చేసుకుందా? ఏమైనా హత్యలు చేయటానికిగానీ, ఆత్మహత్యలు చేసుకోవటానికిగానీ ఇది చాల అనువైన ప్రదేశం!

11

మమత వెనుకగా నేలమీద ఎండుటాకులు గలగలమనడం ఆమెకు దడపుట్టుకు వచ్చింది. ఎవరైనా హంతకులు తనను వెంటాడుతున్నారా? క్రితం రాత్రి తన గదిలో ప్రత్యక్ష మయిన ఆకారం తనను వెంబడిస్తున్నదా మళ్ళీ!

ఏదైనా పందిగానీ లేక మరేదైనా జంతువేమో అని సరి బెట్టుకోజూసింది. ఒక్కక్షణంఆగి వెనుకకుతిరిగి చూసింది. ఆమె దృష్టికి ఎవరూ కనబడలేదు. అప్పటికీ "ఎవరది?" అని గట్టిగా అరిచింది. సమాధానం రాలేదు.

ఆమె అరుపుకు చెట్లమీద పక్షులు గోలగాలేచి మళ్ళీ సర్దుమణిగినయ్. గుడ్లగూబ ఒకటి వికృతంగా అరుస్తూ అటుగా ఎగిరిపోయింది.

గుండె చిక్క బట్టుకుని ఆమె మళ్ళీ అడుగులు వేయ సాగింది. తనను ఎవరన్నా వెంబడించే మాటే గనుక నిజ మైతే, ఆ వెంబడిస్తూన్న వ్యక్తికి ఈ ప్రదేశం కుణ్ణంగా తెలిసి ఉండాలి. లేకపోతే తనకు చీకట్లో నడవడమే కష్టంగా ఉన్నచోట, తనను అనుసరిస్తూ, చెట్ల మాటున దాక్కుంటూ తన ఉనికి బయట పడకుండా వెంబడించగలడా?

దోవ కొద్దిగా మలుపు తిరిగింది. తనకు ఆహారంగా పనికి వచ్చే జంతువు మీదకు అతి లాఘవంగా దూకే పులిలా ఆగంతకుడు ఆమెపై బడాడు.

అసలే దోవ సన్నం, కాళ్ళు వణకుతున్నయ్. అడుగులేమో తడబడుతున్నయ్. మెరువులా, వెనకు దిరిగి, తనను ఎదు ర్కొనే ఆగంతకుడ్ని ఆనవాలు పట్టటానికి ప్రయత్నించింది మమత.

కాని ఆగంతకుడు తన చేతిలోని కర్రతో ఆమె మోకాళ్ల

క్రింద బలంగా కొట్టాడు. మమత నేల బారుగా క్రింద బోర్లగా పడిపోయింది. ఆమె తల అగాధంలోకి చూస్తున్నది. అయితే మమత ముందే జాగ్రత్త పడడంవలన ఆగంతకుడు ఊహించినట్టుగా ఆమె నేరుగా అగాధంలోకి దూకలేదు!

నేలమీద పడటంలో రాళ్ళు ఆమె ముఖానికి కొట్టుకుని నుదట గాయం చేసినయ్. మోచేతులు దోక్కుపోయాయి. మోకాళ్ల దగ్గర చీర చిల్లులు పడింది.

ఆగంతకుడు ఆమె కాళ్లు పట్టుకుని ఆమెను మరింత ముందుకు జరిపి వదిలేశాడు. సరిగా అదే సమయంలో మమత తన రెండు చేతుల్తోనూ అగాధం గోడను తడిమింది. అగాధం అంచునుంచీ నేలలో నుంచి వచ్చిన చెట్ల వేళ్ళు అక్కడక్కడ ఎడల్గా ఉన్నాయ్. ఆమె వాటిని దొరక బుచ్చుకుంది.

ఆ చెట్ల వేళ్ళు చాంతాళ్లకన్న లావుగా ఉన్నయ్. వాటిని రెండు చేతుల్తోనూ పుచ్చుకుని గాలిలో, నేలమీదినుంచి వంద గజాల ఎత్తులో ఊగులాడుత్తూ, గుండెలవిసి పోయేలా ఆ క్రందన చేసింది, మమత.

ఆమె ఆర్తనాదం క్వారీ గోడలకు తాకి డజను కంఠాలు అరచినట్టుగా మారు మ్రోగి పోయింది. ఆ కేక విని ఆ చుట్టుపట్ల ఎవరైనా పరుగెత్తుకు వస్తారేమో అని ఆమె ఆశపడింది.

ఆమె చేతులు లాగేస్తున్నయ్. తన శరీరం బరువంతా చేతుల్లోని శక్తిపై ఆధారపడి ఉండి. అలా తను ఎంతసేపు అని ఉండగలదు? తన చేతుల్లోని చెట్ల వేళ్ళు ఏ ఒకటి తెగిపోయినా, తను తెగినగాలి పటంలా అగాధం అడుక్కి చేరు కోవటం ఖాయం!

తనను ఆవరించిన భయాన్ని పార్రదోలి, కొంత గుం దిటవు కలిగించుకుంది ఆమె. తన కాళ్లతో గూడ గోడ తడిమింది. లావుగా ఉన్న చెట్ల వ్రేళ్ల చిన్న మెట్లులాగ ఆ కాళ్ల నిల్రదొక్కు కోవటానికి ఆసరా ఇచ్చినయ్.

అలాగే నెమ్మదిగా, ధైర్యంగా ఒక్కొక్కవేరునే పట్టుకుని ఆ పై అంచుకు చేరింది. ఒక చేత్తో చెట్టువేరుని పట్టుకు కొద్దిగా ఎగిరి బాటకు అటుగా ఉన్న చెట్టుబోదెను లంకిం కోవటానికి ప్రయత్నించింది.

నిజానికి ఆ ఎగురుడికి, ఆమె చేతికేమీ దొరకని పక్షంలే ఆమెనేరుగా అగాధంలోకి జారిపోయి ఉండేది. ఆమె అదృష్ట బాగుండి, ఆమె చేతికి చెట్టు బోదె ఆసరాగా దొరికిం రెండో చేయిగూడ చాచి ఆ బోదె చుట్టూ చేతులు వేసిం రెండు చేతుల్ని కలిపి బంధం వేసింది.

ఆ తర్వాత నెమ్మదిగా ప్రాకుతూ, శరీరాన్ని పూర్తి గట్టున పడేసింది. బాటమీదకు చేరి కూలబడ్డాక ఆమె ఎక్కడలేని భయం కలిగింది. ఆగంతకుడు ఇంకా అక్క పొంచి ఉన్నాడేమో, మళ్ళీ వచ్చి పడతాడేమో అని ఒ క్షణం చూసింది.

కానీ ఆగంతకుని జాడలేదు. తను అగాధంలోకి పడిపో వేసిన పొలికేకకు వాడు ఎప్పుడో పారిపోయి ఉంటాడని యించింది.

నెమ్మదిగా లేచి నిలబడింది. ఒక చెట్టు తర్వాత మ చెట్టుని పట్టుకుని నడుస్తూ, అగాధానికి దూరమయి మమత.

పాలరాతి భవంతి చేరువలోకి వచ్చింది. ఆమె జుట్టం చిందరవందరగా ఉంది. చీర చాలా చోట్ల చిరిగిపోయిఉం

కులమీద, ముఖం మీదా గాయాలయినయ్. వాటినుంచి
ఏన నెత్తురు ఆమెను ఇంకా భయంకరంగా, చూస్తే భయ
లా చేసినయ్.

అప్పటిదాకా జయ ఇంకా బ్రతికే ఉందని నమ్మిన తను,
ుడు జయ హత్య చేయబడే ఉంటుందని విశ్వసిస్తోంది.
మె గూడా అగాధం అడుగున శాశ్వత నిద్రలో ఉండి
టుంది. తనకూ అదేగతి పట్టబోయి, వెంట్రుక వాసిలో
ుపోయింది. మృత్యు దేవత నోట్లోకి వెళ్ళి, మళ్ళీ బయట
గలిగింది తను. జయకు ఏ ప్రమాదం సంభవించి
టుందో, తను ప్రత్యక్షంగా చూడగలిగింది ఈ రోజున.

2

వాకిట్లోనే మమతకు ఎదురయాడు లక్ష్మణరావు. ఆమెను
ుస్తూనే "మమతా! ఏమయింది తల్లీ నీకు!" అంటూ
ుగా అరిచేశాడు.

మమత వాకిలిమెట్లదగ్గరే కుప్పగా కూలబడిపోయింది.
లోపల్నుంచి వరలక్ష్మి, నాగరాజూ, పద్మినీ పరుగెత్తు
్చారు. అంతా కలిసి సాయంపట్టి, చేతులమీద ఆమెను
మీద పడుకోబెట్టారు.

వంటమనిషి వేడికాఫీ తెచ్చి ఆమె చేత త్రాగించింది.
లక్ష్మి వేడినీళ్ళలో గుడ్డను తడిపి ఆమె గాయాల్ని శుభ్రం
, మందువేసి కట్లు కట్టింది.

"ఏం జరిగింది? ఎక్కడన్నా పడ్డావా?" వరలక్ష్మిఅడిగింది.

"నేను పడలేదండీ! ఎవరో నన్ను అగాధంలోకి నెట్టి వేయ
ికి ప్రయత్నించారు!" అంటూ జరిగినదంతా చెప్పుకొ
ది మమత.

"అరి దేవుడా? ఎంత పని జరిగింది. చూడమ్మా మమతా!

ఇక ఎన్నడూ నీవు ఒంటరిగా బయటకు వెళ్ళొద్దు!'' అన్నాడు లక్ష్మణరావు.

''అబ్బ! వింటానికే. గుండె లవిసిపోతున్నయ్. ఇంకా ఆమె ఎంత క్షోభించిందో!'' పద్మిని సానుభూతి చూపింది.

మమత తల త్రిప్పి పద్మినికేసి చూసింది.

పద్మిని జుట్టు కొద్దిగా రేగిపోయి ఉంది. చీరమీద అక్కడక్కడా ఎర్రమట్టి, అగాధం చుట్టూ ఉన్నటువంటిదే! ఎర్రమట్టి మరకలున్నాయ్. ఆమె మోచేతిక్రింద గీక్కుపోయి నట్టుగా ఉంది.

మమత అనుమానంతో కళ్ళు పెద్దవిచేసి చూసింది మళ్ళీ. మమత చూపులకు తాళలేని దానిలా పద్మిని తల వాల్చుకుంది.

తన 'మనసులోని అనుమానాన్ని ఆమె పసిగట్టినట్టుంది, ఏడ్పుగొంతుతో'' నేను మాత్రంకాదు మమతా! ప్రమాణంచేసి చెబుతున్నాను. నిన్ను త్రోసింది నేను మాత్రంకాదు. ఈ సాయంకాలం నేను అడవిలో అగాధందాకా వచ్చిన మాటనిజమే! కాని సూర్యుడు దిగిపోగానే నేను ఇంటికి తిరిగి వచ్చేశాను.'' అంది.

''చీకటి పడుతూన్నదనే ఆత్రంలో నేను వస్తుంటే కాలి కేదో ఎండుకొమ్మ తగిలి నేను బోర్లా పడ్డాను. నా మాట నమ్మ!'' పద్మిని అతిదీనంగా అంది.

అక్కడ చేరినవారంతా నోరు తెరచుకుని ఆశ్చర్యంతో మమత, పద్మిని ముఖాలవంక చూశారు. ఏమీ అర్థం కానట్టుగా.

నాగరాజు మాత్రం తన చెల్లెల్ని సమర్థించాడు. ''అవును మమతా! ఆమె చెప్పేది నిజమే! నేను భవంతిపై అంతస్థులో నిలబడి అడవి వైపుగా చూశాను. పద్మిని గబ గబ వస్తూ

న్నది. అంతలోనే ఆమె బోర్లా పడిపోయింది నేలమీద బహుశా తొందరలో ఆమె చీరకుచెళ్లు అడ్డం పడి, ఆమె పడిపోయి ఉండవచ్చని నేను ఊహించాను.''

పద్మిని కళ్ల వెంట జలజల నీళ్లు రాలినయ్.

''అయితే బాగా చీకటిపడిన తర్వాతే నీవు ఆ దారివెంట వచ్చావన్నమాట! ఆ దారి పగలే ప్రమాదకరం. ఇక చీకట్లో చెప్పాలా? నీవు అసలు అటు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందమ్మా'' లక్ష్మణరావు ఆప్యాయంగా అడిగాడు.

''జయ గురించిన సమాచారమేమైనా తెలుసుకుందామని కామమ్మ ఇంటికి వెళ్లి, చీకటి పడుతున్నదనే ఆత్రం కొద్దీ ఆ దారంట వచ్చాను.''

''అయితే నిన్ను అగాథంలోకి త్రోసిన వ్యక్తిని నీవు గుర్తించనే లేదన్నమాట?'' లక్ష్మణరావు అడిగాడు.

''లేదండీ! అంతా కనురెప్ప పాటులో జరిగి పోయింది. అదీగాక ఆగంతకుని తలకు ముసుగు ఉంది.''

''ఏవరయితేనేం లెండి! మమత సురక్షితంగా ఇల్లుచేరింది. అదే పదివేలు! కానీ ఈ ఇంట్లో, నివసించే వ్యక్తులందరూ పెద్ద ప్రమాదంలో చిక్కుకున్నారనిపిస్తున్నది.'' భయంతో బిక్కు బిక్కుమంటూ పలికింది వరలక్ష్మి.

''ఇప్పటికయినా జయకు ఏం సంభవించి ఉంటుందో తెలుసుకున్నారా?'' జలజమ్మ పెద్ద పోజుపెట్టి అడిగింది.

''అలా ఎందుకనుకోవాలి? మమత, ఆపదలోంచి బయట పడ్డట్టే, జయగూడ బయటపడి ఎక్కడో తిరుగుతూ ఉండ చ్చని ఎందుకనుకో గూడదు?'' నాగరాజు వేసిన ప్రశ్నకు జలజమ్మ చికాకు పడింది.

''ఇదుగో నాగరాజా! ఒకసారికాదు, వందసార్లు చెబుతాను,

జయ చనిపోయిందని. ఆమె గూడ మమతలాగే ఆ అగాధం లోకి త్రోసి వేయబడి ఉంటుంది. అసలీ ఇల్లే అంత! నిష్ట దరిద్రపుది. ఈ కొంపలోకి వచ్చిన వారెవరూ ఆరునెలలన్న జీవించరు!'' జలజమ్మ సణిగింది పెద్దగా.

''అలా అయితే ఇంకా తమరెందుకిక్కడ? తక్షణం మూటాముల్లె సర్దుకుని వెళ్లిపో!'' లక్ష్మణరావు ఆమెను శాసించాడు.

''అంత తేలికగా వెడతానా? జయ ఆచూకీ తెలుసుకుని గానీ వెళ్ళను. ఈ లోగా నన్ను వెళ్లమనటానికి నీకుగూడ అధికారంలేదు!'' రుసరుస లాడుతూ జలజమ్మ వంటగదివేపు నడిచింది, అన్నం పళ్ళేల మీద దాడి చేయటానికి.

13

గత రెండు రోజులుగా మమతకు సుందరం కనబడలేదు. అతడికోసం, ఈ భవంతిలో పద్మిని, మమత అనే ఇద్దరు అందమైన అమ్మాయిలు కాచుకుని ఉన్నారని అతగాడికి తెలియదేమో!

సుందరం ఇంటికి వెళ్ళి అయినా సరే, అతడ్ని కలుసుకోవాలనే కోరిక కలిగింది మమతకు.

డ్రెస్ అయి మేడమెట్లు దిగి హాల్లోకి వచ్చింది మమత

హాల్లో జలజమ్మ సోఫాలో కూర్చుని ఏదో వారపత్రిక చదువుకుంటున్నది.

మమతను చూడగానే ఆమె పుస్తకం మూసేసింది.

''ఏమమ్మాయ్! నీవు ఇంకా ఇక్కడే ఉన్నావూ? ఈ ఇంట్లో ఉండే మనుష్యులకు అడుగడుగునా ఆపదలు వాటిల్లుతున్నయ్. నీ మేలు కోరి చెబుతున్నాను. మరో ప్రమాదం ముంచుకు రాకముందే వెళ్లిపో!''

"ఇదుగో జలజమ్మా! ఇదే చెబుతున్నాను నీకు! ఈ మమత భయపడి ఏ పనీ చేయదు. జయ ఆచూకీ తెలిసేదాకా ఈ ఇంట్లోంచి కదలను."

"నీ మంచికే నే చెబుతూంట!"

"నా మంచి నాకు తెలుసులే!"

"నువ్వొట్టి మొండి ఘటానివి. మళ్లీ ఏదో ఆపద వచ్చి నప్పుడు నా మాట విననిదానికి నీవు చింతిస్తావ్!"

మమత విసురుగా తలుపు తెరుచుకుని బయటకు నడిచింది. సుందరం ఇల్లు గుర్తులు చెప్పాడు లోగడ. ఆ గుర్తుల ప్రకారం వెళ్ళింది మమత.

సుందరం ఇల్లుగూడ ఎంతో అందంగా ఉంది, చిన్నదైనా. అతగాడు ఇంట్లో ఉంటాడో ఉండడో అనిసంశయిస్తూ వెళ్ళిన మమతకు అతడు వాకిట్లోనే ఎదురు పడడం ఆనందాన్ని కలిగించింది.

"దారి తప్పలేదు కదా!" సుందరం నవ్వుతూ అడిగాడు.

"లేదు! నీ కోసమే వచ్చాను! ఇంట్లో లక్ష్మణరావుగారు లేరు! నీవూ రెండు రోజుల్నుంచి కనబడలేదు. జయ సమాచారం ఏమన్నా చెబుతారేమో అని వచ్చాను ఇలా! కాకపోతే ఈ సారగారికి ఎప్పుడూ పనేగదా, ఇంట్లో ఉంటారోఉండరో అని సంశయించాను".

"నీకా భయం అక్కర్లేదు, నేను ఇంట్లో ఉన్నా లేకపోయినా ఈ గృహం ద్వారాలు నీ కోసం ఎప్పుడూ తెరిచే ఉంటయ్!"

"ఏమిటో ఆ ప్రత్యేకత! ఇంతకీ జయ విషయంఏమైనా?"

"ఇంకా ఏమీ తెలియలేదు. లక్ష్మణరావు పోలీస్ రిపోర్టు ఇవ్వటానికి టౌన్‌కి వెళ్లారు."

మమత మౌనంగా ఉండిపోయింది.

సుందరం ఆమెకు దగ్గరగా వచ్చాడు. ఆమె మీదక వంగి ఆమె పెదవులపై స్పృశించాడు.

మమత చిరుకోపం చూపింది. "ఏమిటీ దౌర్జన్యం? మనిద్ద చర్యలను జయ చూస్తూనే ఉంటుంది!"

"అవును! జయ కోసమే నీవూ వచ్చావ్! నేనూ కాచుకు ఉన్నాను! ఆమె ఏమయిందో ఏమో!"

బయట, వాకిలి తలుపు భళ్లున కొట్టుకున్న చప్పుడవటం తో ఇద్దరూ ఉలిక్కిపడి దూరంగా జరిగారు. సుందరం గ గబ వాకిలి దగ్గరకు వెళ్లి చూశాడు.

దూరంగా, వెళ్లిపోతున్న పద్మిని కనుపించింది. "హా భగవాన్! ఈ శూర్పణఖ కంటపడనే పడ్డాం! ఇక ముందు ! ఆపదలు రాబోతాయో!" అన్నాడు పెద్దగా.

మమత, తనకూ, కామమ్మకూ మధ్య జరిగిన సంఘర్ ణను చెప్పింది సుందరానికి.

"ఆమె ఇంటినుంచి వస్తూనే గదా నేనూ ప్రమాదాని గురైంది. ఆమె ఇంటినుంచి బయలుదేరిన జయ గూ మాయమయింది. ఆమె ఇంటికి ఈ సంఘటనలకూ ఏదైన లంకె ఉందా?" అంది మమత.

"ఆమె ఆడది. కాకపోతే కొంచెం గయ్యాళి స్వభావంకలది ఆమె హత్యలు చేస్తుందని నేను అనుకోను! ఎందుకయినా మంచిది. నీవు మాత్రం మళ్ళీ అగాధం ఛాయలకు పోవద్దు!"

మమత తలూపి కుర్చీలోంచి లేచింది. సుందరం దగ్గ సెలవు తీసుకుని ఇంటికి తిరిగి వచ్చింది.

14

తన గది తలుపు బార్లా తెరచి ఉండటం చూసి మమ ఆశ్చర్యపోయింది. ఒకవేళ _ జయగాని తిరిగి వచ్చిందా అ

ఊహాగూడ కలగకపోలేదు.

ఆత్రుతగా లోపలకు వెళ్లిన మమతకు, తన బెడ్‌మీద
ూర్చున్న పద్మిని కనుపించింది. ఆమె కోపంతో బుసలు కొడు
ున్నది.

"ఇన్నాళ్ళూ నీవు మంచిదానివని సహించాను! నీ అంత నీచు
ాలు ఇంకోతె ఉండదు!" అంటూ ఎగిరింది పద్మిని, మమతను
ూస్తూనే.

"ఏమిటి నీవనేది?" విసుక్కుంటూ అడిగింది మమత.

"అదే! నీవు ఎవరింటికి వెళ్లి కులికి వస్తున్నావ్? సుందరంతో
। రంకునంతా కళ్లారా చూశాను!"

"ఇంకేం! వెళ్లి పేపర్లో వేయించుకో!" అతి నిర్లక్ష్యంగా
ల ఎగురవేసింది మమత.

"పేపర్లో వేయిస్తానో? తీట ఒలిపిస్తానో? నాతడాఖా
ూపిస్తానేవ్!" అంటూ పద్మిని మమత మీదకు దూకింది.
న గోళ్లతో ఆమెను రక్కింది. అందిన చోటల్లా కొరికింది.

"ఏయ్ పద్మిని? ఏమిటీ దౌర్జన్యం? నాకు కోపం వస్తే
ను మనిషిని కాదు సుమా!"

"అబ్బ! పెద్ద ఆరింద వచ్చింది! జయ మంచికోరేదానిలా
ఈ ఇంట్లో ఎందుకు తిష్టవేశావో నాకు తెలిసిందిలే! సుంద
న్ని నాకు కాకుండా చేయాలనేగా?" అంటూ మళ్లీ ఆమె
ాద కలయబడింది.

మమతలో ఓర్పు నశించింది. తన పిడికిళ్లు బిగించి,
ద్మినిని దభీ దభీ మని గుద్దింది మమత.

ఈ ఎదురుదాడికి తట్టుకోలేక పద్మిని పడిపోయింది,
ంమీద.

"నీ ప్రేమ వ్యవహారం అంతా నాకు ఇప్పుడు అర్దమవు

తోంది. కామమ్మ ఇంటికి వెళ్లేదానిలా నటిస్తూ, సుందరాన్ని కలుసుకోవటానికే నీవు అగాధం వేపుగావెళ్లావ్! చీకటిపడే దాకా వాడితో కులికి, ఒళ్ళుమరచి నడిచి అగాధంలో పడబోయావ్! నిన్నెవరో నెట్టటానికి ప్రయత్నించారనేది నీ రంకుతనాన్ని కప్పి పుచ్చుకోవటానికి నీవు అల్లిన కట్టుకథ!''

ఉద్వేశంతో రొప్పుతూ, ఏడుస్తూ అంది పద్మిని.

''అయితే నేనెక్కడకు వెళ్లినా నా వెనుకే దొంగచాటుగా'' వస్తున్నావన్నమాట. నన్ను అగాధంలోకి నీవే త్రోసిఉంటావ్, నాపై ఈర్ష్యతో.

ఇద్దరూ కోపంలో ఒకొర్నొకరు ఆరోపించుకోసాగారు.

ఈగోల విని వరలక్ష్మి పైకి వచ్చింది.

''సుందరంతో నాకే సంబంధమూ లేదు నువ్వనుకుంటున్నట్టుగా!'' మమత అనునయంగా పలికింది.

''నీవు రాక పూర్వం అతడు నాతో నవ్వుతూ మాట్లాడే వాడు. నీ మూలంగానే అతడు నా వంక చూడడం లేదు. అతడ్ని నీ చూపుల వలలో వేసుకోలేదూ నువ్వు? నిన్ను నిజంగా అగాధంలోకి త్రోసినా పాపంలేదు.'' పద్మిని పెద్దగా అరుస్తోంది.

''ఏమిటే ఈ గోలంతా?'' వరలక్ష్మి జోక్యం . కలుగజేసుకుంది.

''నేనేమీ చేయక పోయినా, పద్మిని నాపై ఏవో ఆరోపణలు చేసి నన్ను రక్కి, గికి, కొరికింది.'' అన్నది మమత తన ఒంటిపై గాట్లు చూపిస్తూ.

''అబ్బ! అక్కడకు నీవు సత్య సంధురాలివి. అపర దేవతవు. నేనేమో రాక్షసిని. పిశాచాన్ని!'' అని ఎక్కిరించింది. పద్మిని. ఆ తర్వాత తన తల్లివంక చూసి అంది,'' చూడమ్మా! నన్ను

అగాధంలోకి త్రోసి చంపుతుందట!''

"పద్మినీ! నీ అహంకారాన్ని తగ్గించుకో! నీ తొందరపాటు వల్లనే కష్టాలు కోరి తెచ్చుకుంటావ్! నీవు అనవసరంగా నోరు జారిందానికి మమతకు క్షమాపణ చెప్పుకో ముందు! "వరలక్ష్మి కోపంగా అంది.

"నాతో యుద్ధం చేసి అదే నన్ను పడేసింది. దాన్నే క్షమాపణ చెప్పుకోమను!''

వరలక్ష్మి అసహనంగా మమతకేసి చుసింది.

"నిజమే! ఆమెను గుద్ది, క్రిందపడేశాను. అందుకు క్షమాపణ చెప్పుకోవడానికి గూడ నేను సిద్ధంగానే ఉన్నాను. కాని ముందు చేయి చేసుకున్నది పద్మినే!'' వరలక్ష్మికి కష్టం కలిగించటం ఇష్టంలేక ఉన్నమాట చెప్పేసింది.

"అగాధంలోకి నిన్ను నెట్టింది పద్మినే అని అనుమానిస్తున్నావా.'' వరలక్ష్మి మళ్ళీ అడిగింది.

"అబ్బే లేదండీ! ఒకవేళ నేను అలా నోరుజారినా, అది కేవలం కోపంలో అని ఉంటాను.''

వరలక్ష్మి టేబుల్‌మీద నీట్‌గా సర్ది ఉన్న సూట్‌కేస్ చూసింది.'' ఏమిటి? ప్రయాణమా?'' అడిగింది.

"అవునండీ!''

"ప్రస్తుతం అదే మంచిది. జయ సమాచారం తెలిసినవెంటనే నీకు జాబు వ్రాస్తాం. ఇంకా ఈ ఇంట్లోనే ఉంటూ నీవు కష్టాలనుకొని తెచ్చుకుని, మమ్మల్ని ఇరకాటంలో పెట్టేకన్న అదే మంచిది. రావే పద్మినీ, పోదాం!'' అంది వరలక్ష్మి.

వరలక్ష్మి వెంట పద్మినిగూడ వెళ్ళిపోయింది.

మమత ఆలోచనలో పడిపోయింది. ఈ ఇంట్లో ఏ క్షణానికి ఏం ముంచుకు వస్తుందో తెలీకుండా ఉంది. అందుకని

ముందు ఈ ఇల్లుని వదలిపోవటమే మంచిది.

కాని ఆమెకు ఈ తరుణంలో తిరిగి వెళ్లిపోవటానికి మనసు ఒప్పడంలేదు.

తనపై హత్యా ప్రయత్నం, తను జయ చీరను ధరించినప్పుడు కామమ్మ పోట్లాడడం, ఇప్పుడు పద్మిని అసూయతో తనను ఎదుర్కొనటం, ఇవన్నీ యదాలాపంగా జరిగిన సంఘటనలు కావనీ, వీటి వెనుక అభేద్యమయిన కుట్ర ఉందని పిస్తున్నది ఆమెకు.

కనుక తను మరికొద్ది రోజులు ఈ ఇంట్లో, లేదా ఈ ఇల్లు వదల దల్చుకుంటే, ఈ గ్రామంలోనే మరికొద్ది రోజులు ఉండగలిగితే! తన మొదటి ప్రయత్నం విఫలమయిందని గ్రహించిన హంతకుడు మళ్లీ తనను, రెట్టించిన కసితో, ఎదుర్కొంటాడు.

ఆ ప్రయత్నంలో అతడ్ని తను దొరక బుచ్చుకోవాలి!

ఆమె మనసులో సుందరం ఇల్లు మెదిలింది. అందులో అతడూ మరో పని మనిషి ఉంటున్నారు. తను అక్కడ కొద్ది రోజులు ఉండదలిస్తే అతడు కాదనడని తనకు నమ్మకంఉంది రేపు తెల్లారుతూనే తను ఈ పాలరాతి భవనానికి స్వస్తి చెప్పాలి

15

సిటీ నుంచి లక్ష్మణరావు తిరిగి రాలేదు. ఆ రాత్రి అందరూ విడివిడిగా, ఒకరి తర్వాత ఒకరు భోజనాలు కానిచ్చారు, ఒకరికొకరు తారస పడటం ఇష్టంలేని వాళ్లలా.

రాత్రి తొమ్మిది గంటలు కావస్తున్నది. పల్లెసీమల్లో త్వరగానే ఊరు సద్దుమణుగుతుంది. అంతా ప్రశాంతంగా ఉంది వెన్నెల అడవిలో విరగగాస్తున్నది.

మమతకు నిద్ర రావటంలేదు. ఎప్పుడు తెల్లవారుతుందా

ఎప్పుడు ఈ ఇంట్లోంచి బయట పడదామా అని ఆతృతతో కళ్లు మూతలు పడటంలేదు.

ఆమె గదితలుపు లోపల గడియవేసుకుంది. కొవ్వొత్తులు రెండుమూడు వెలుగుతున్నయ్.

తలుపుమీద ఎవరో గీకిన చప్పుడయింది. మమత ఉలిక్కిపడింది. లేచి బెడ్‌మీదనే కూర్చుంది. శ్రద్ధగా ఆలకించింది, ఆ చప్పుడు ఎక్కడనుంచి వస్తున్నదా అని?

పిల్లిగానీ, పందికుక్కగానీ గోడను గీరుతున్నట్టుగా శబ్దం అవుతోంది. ఆ శబ్దం బాతురూమ్ నుంచి వస్తున్నదని గ్రహించింది ఆమె.

బెడ్‌మీద నుంచి దిగి కొవ్వొత్తిని చేతిలో పుచ్చుకుని బాతురూమ్ దగ్గరకు వెళ్లింది. బాతురూమ్‌కి గజందూరంలో నేల గచ్చులోంచి ఒక పాలరాయి పలక కొద్దిగా జరపబడి ఉండటం చూసింది. ఆమె గుండె గబగబ కొట్టుకుంది.

అయితే ఆనాడు తన గదిలోకి వచ్చిన వ్యక్తి ఈ రహస్య ద్వారంలోంచి వచ్చి ఉండాలి. తను దీపం వెలిగించేలోగా అతను మళ్లీ ఈ దారంట నేల మాళిగలోనికి జారుకుని ఉండాలి.

రహస్యం తెలిసిపోయినదానిలా మమత ఆనందంతోఎగిరింది. పాలరాతి పలకను పూర్తిగా ఇవతలకు జరిపింది.

భూమిలోకి సన్నని మెట్లు కనుపించినయ్. ఎవరన్నా మనుష్యులు కనబడతారేమో అని కొవ్వొత్తిని లోపలకు పోనిచ్చి చూసింది. ఆమె కంటికి ఎవరూ కనబడలేదు.

తన ప్రాణాలు పోయినాసరే, జయను మాయం చేసిన హంతకుడ్ని లేదా హంతకురాల్ని పట్టుకోవాలనే తాపత్రయంతో మమత, కొవ్వొత్తిని చేత్తో పట్టుకుని మెట్లు దిగి పోసాగింది.

హంతకుని ఆచూకీ దొరుకుతుందనే ఉత్సాహంతో ఆమె

ఒక్కొక్క మెట్టే దిగి అంతకంతకూ పాతాళంలోకి దిగుతోం
ఒక చేత్తో కొవ్వొత్తి పట్టుకుని, మరో చేత్తో మెట్ల ప్రక్క
ఉన్న రెయిల్స్‌ను పట్టుకుని మెట్లు దిగసాగింది.

లోపలంతా చెడువాసనగా ఉంది. కన్ను పొడుచుకున్నా క
రాని కటిక చీకటి. ఎటువంటి ధైర్యస్తులకైనా భీతావహం కలి
గించేదిగా ఉంది ఆ వాతావరణం.

మెట్లు ఇంకా ఎంతదూరం ఉన్నాయో అని వంగిచూసిం
మమత చేయిజాపి. కొవ్వొత్తిని దూరంగా ఉంచింది. ఇం
ఎక్కువ దూరం కనబడుతుందని.

అదే ఆఖరు మెట్టు. ఆ తర్వాత నేల కనబడుతోం
చేయిజాపి కొవ్వొత్తిని అన్నివేపులా చూపుతూ అక్కడ,
నేలమాళిగలో ఏ మున్నదో చూడటానికి ప్రయత్నించింది.

చీకట్లో కప్పుకు ప్రేలాడుతున్న గబ్బిలం ఒకటి, కొవ్వొ
వెలుగుకి ఝడుసుకుని అటూ ఇటూ ఎగిరింది.

ఏదో గబ్బిలంలాంటి వస్తువు వచ్చి కొవ్వొత్తిమీద పడిం
గబ్బిలం ఎగురుతూ, కొవ్వొతి సెగ తగిలి పడిందో లేక అక్క
చీకట్లో దాగిన వ్యక్తి కొవ్వొత్తిని ఆర్పేయాలని చేసిన ప్ర
త్నమో అని భయపడింది మమత.

ఆమెలోని ఆఖరి ఆశా జ్యోతిలా, ఆమె చేతిలోని కొవ్వొ
గూడా ఆరిపోయింది. గాడాంధకారంలో, ఏకాకిగా, హంతక
దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అక్కడ చిక్కుపడిపోయింది

ఏదో నల్లని ఆకారం, ఆడో మగో తెలియని మునుగేసు
ఆకారం ఆమెనుగట్టిగా పట్టుకుంది, తన రెండు చేతుల్తోన
మమత ఆ పట్టులోంచి విడివడడానికి పెనుగులాడింది.

ఆ ఆకారం ఆమెను ముందుకు నెట్టటానికి ప్రయ
స్తున్నది. దాన్నిబట్టి తన ముందు లోతు తెలియని కందక

న ప్రాణాలు తీయగలిగేటంత లోతుగల కందకం ఉండి ంటుందని మమత ఊహించింది.

ఆమె చేతులకు ఇంకా మెట్లమీద రెయిల్స్ తగలటంతో ను మెట్ల చివరదాకా, రాలేదనీ, మెట్లు మలుపు తిరగటంలో న్న దిమ్మను తను నేలగా భ్రమశాననీ గుర్తించింది.

అంటే తను మెట్లకు పైకీ, క్రిందా కాకుండా మధ్యలో న్నట్టుగా గ్రహించింది. ఆ ఆకారం తనను మెట్ల మధ్యలో ంచి క్రిందకు తోసేయాలని ప్రయత్నిస్తోంది. అంతలో ఆకారం తనను వదిలి రెండు మెట్లు పైకెక్కింది. మరు ణంలోనే ఆకారం తన కాలుతో బలంగా మమత తలకేసి న్నింది, రెండు చేతుల్నీ రెండు ప్రక్కల రెయిల్స్‌ని పట్టుకుని.

మమత బాధతో మెలికలు తిరిగిపోయింది. చీకట్లో తనకు ార్పు పడమర తెలీకుండా ఉన్నాగానీ, ఆ ఆకారం చీకటికి గా అలవాటు పడినట్టుంది, తనను ఎడా పెడా వాయిం స్తున్నది.

ఆకారం మరోమారు బలంగా తన్నిన తాపుకు మమత యిల్స్ మీదుగా ఎగిరి అవతల పడింది. పడిపోతూ చేతుల దిన రెయిల్‌ని పట్టుకుంది. ఆమె కాళ్ళూ శరీరం గాలిలో ట్ల క్రిందుగా వ్రేలాడుతున్నయ్.

ఆకారం బూటుకాళ్ళ ఆమె చేతి వ్రేళ్లను నల్లిని నలిపి ట్టుగా నలిపి వేస్తున్నయ్. ఆ బాధకు తాళలేక ఆమె చేతుల్ని లేసింది.

సుమారు అయిదారడుగుల ఎత్తునుంచి ఆమె నేలమీదపడి యింది. ఏదో కొయ్య పిడిలాంటిది ఆమె ఎడమరొమ్ముకు ్దకుంది. ఆమె స్పృహతప్పి పడి పోయింది.

మమత కళ్ళు తెరచింది. తను కళ్ళు తెరచినా, మూస
కున్నా ఆ చీకటిలో ఒకటేగానే ఉంది. తన చీర అక్కడక్కడ
తడిగా ఉండటాన్నిబట్టి తన ఒంటికి గాయాలయనీ, వాట
నుంచి రక్తం స్రవించి ఉండవచ్చనీ ఊహించుకుంది.

తను స్పృహలేని స్థితిలో ఎంతసేపు ఉన్నదో ఊహించ
కోవటానికి ప్రయత్నించింది. కానీ ఆమెకీ ఏమీ అంతు పట్ట
లేదు. తన రిస్టువాచీని గదిలో టేబుల్ మీద ఉంచేసింది

తనను చంపటానికి యత్నించిన వ్యక్తి వెళ్ళిపోయాడో, లే
తను కదిలితే, మళ్ళీ తనపని పట్టాలని కాచుకుని ఉన్నాడో
ఎందుకయినా మంచిదని, తెలివి వచ్చినాగాని, కొంతసేప
అలానే కదలకుండా ఉన్నచోటునే పడుకుంది.

కాళ్ళమీదా, చేతులమీదా ఉన్న పుండ్లు ఈ దెబ్బలకు రే
పోయి మరీ బాధ పెడుతున్నయ్.

కాసేపు, ఎక్కడన్నా అలికిడి అవుతుందా అనీ, ఏదైన
కదలిక కనపడుతుందా అనీ ఎదురు చూసింది. అలాంటివే
లేవని రూఢి చేసుకున్నాక ఆమె లేచి నిలబడింది. ప్రక్క
గోడ తగిలింది. దాన్ని ఆసరగా చేసుకుని, కాళ్ళూ చేతులు
ఒకసారి విదిలించుకుంది, ఎముకలు విరగలేదని నమ్మకం కలిగా
రెండడుగులు వేసి తన పరిసరాల్ని పరీక్షగా చూడసాగింది.

చీకటికి తన కళ్ళుకొంత అలవాటు పడినాగానీ, ఆమె
గ్రుడ్డిదానిలా, తన చేతులతో ముందున్న వస్తువుని తడిమి
చూసిగానీ అడుగు వేయటంలేదు. తనకు చేరువలో తనన
గాయపరిచేందుకుగానీ, చంపేందుకుగానీ ఏదైనా ట్రాప్ అమ
ర్చబడి ఉండచ్చని ఆమె భయం.

మరో నాలుగు అడుగులు వేసేసరికి ఆమె కళ్ళకు వెండి లా తెల్లని కాంతి కనుపించింది. అది వెన్నెల అనీ, గోడ ందుగానో లేక తలుపు క్రిందుగానో వెన్నెల వెలుగులోపలకు పతోంది అని గ్రహించేసరికి, మరోసారి తను మృత్యు ఖంలోంచి బయట పడ్డానని సంబరపడింది.

ఆ వెలుగుకూ తనకూ మధ్య ఏదైనా ప్రమాదం పొంచి దేమో అని, మోకాళ్ళమీదా పాకుతూ ఆ వెలుగుని ంకుంది.

చేత్తో తలుపుని తడిమి చూసింది. ఆ తలుపుకు లోపలే యపెట్టి, తాళం వేయబడిఉంది. తన బొడ్లో ాల గుత్తి ఉంది, అదృష్టవశాత్తూ. ఆ గుత్తిని తీసి క్క తాళం చెవితో తాళాం తీయటానికి ప్రయత్నిం ది.

అరగంట సేపు తాపత్రయ పడ్డాక, తాళం ఊడివచ్చింది. ముతీసి, తలుపు తెరచింది. రివ్వుమని చల్లని గాలి లోపలకు ంది. ఆ కమ్మనిగాలి ఆమె పాలిటి సంజీవిలా తోచింది, ం తన గాయాల్నీ, బాధనీ మరచిపోయి గడ్డి తివాసీలాంటి లోకి అడుగు పెట్టింది.

పాలరాతి భవనం చుట్టూ ఉన్న ఆవరణలో పడమరదిక్కుగా నిలబడి ఉన్నట్టు తెలుసుకుంది. అయితే తనువచ్చిన ి చుట్టూ పొదలు దట్టంగా అల్లుకుని ఉన్నాయ్, బహుశా ంగా రాకపోకలు లేకపోవడం మూలాన గాబోలు!

పొదలు తప్పించుకుంటూ ఎదురుగా కనుపించిన కాలిబాట పే నడచి వెళ్ళింది మమత.

ఆ దారి నేరుగా సుందరం ఇంటికి దారి తీసింది. తలుపు సుందరాన్ని పిలిచింది.

తలుపు తెరుచిన సుందరం ఆమె అవతారాన్ని చూసి ఏ
క్కయి పోయాడు.

మమత అతడి చాతీపై తలవాల్చి భోరున ఏడ్చింది.

"ఏమిటి మమతా? ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగ
సుందరం.

అతి కష్టంమీద ఏడ్పు ఆపుకుంటూ, జరిగినదం
చెప్పింది మమత. "రెండోసారిగూడ నా మీద హత్యా ప్ర
త్నం జరిగింది. నేను స్పృహ తప్పి పడిపోవడం చూసి ఆగ
కుడు నేను చచ్చిపోయాననుకుని వెళ్లి పోయి ఉండాలి. :
నికి ఆ వ్యక్తి తన్నులకు నేనుగాని బ్రతికి పోయా
మరొకరయితే అప్పుడే చనిపోయి ఉండాల్సిందే!"

పొరబాటు చేశావ్ మమతా! నీకు ఎప్పుడయితే ఆ బిలం
బడిందో అప్పుడే నా వద్దకు వచ్చి ఉండాల్సింది."

"నిజమే! ఆ తొందరలో నాకా ఆలోచనే రాలేదు."

"సరే! పద! నిన్ను కూడా దిగవిడిచి వస్తాను!" అన్నా
సుందరం.

"రేపుదయం నా పెట్టె బేడా సర్దుకుని ఇక్కడకు
స్తాను. ఆ కొంపలో నేనుండ దల్చుకోలేదు. ఏమంట
సుందరం!"

"నీ ఇష్టం! నీవు నా ఇంట్లో ఎన్నాళ్లు ఉండదలుచుకుం
అన్నాళ్లు ఉండవచ్చు!"

మమత, సుందరం ఇద్దరూ తిరిగి పాలరాతి భవ
వచ్చారు.

ఆ ఇంట్లో లైట్లు వెలుగుతున్నయ్ అంత అర్ధరాత్రి
ఇంట్లో మనుష్యులంతా హడావిడిగా తిరుగుతున్నారు.

తను బయటకు వెళ్లిపోయినట్టు గుర్తించారా అని :

ం అనుమానించింది మమత.

ద్వారంలో నాగరాజు ఎదురయ్యాడు.

"పద్మిని కనబడిందా?" అతడి కంఠంలో ఆతృత, దుఃఖం
ండినయ్.

"పద్మిని ఇంట్లో లేదా? మేం చూడలేదు ఆమెను!"
రూ ఒకేసారి బదులిచ్చారు.

"లక్ష్మణరావుగారు పదిగంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి
్రరు, అప్పటికే పద్మిని ఇంట్లో లేదు, ఎక్కడికి వెళ్ళిందో
యుందో?"

"ఇల్లంతా చూశారా?" సుందరం ఆశ్చర్యంగా అడిగాడు.
అంతలో లక్ష్మణరావు వచ్చాడు అక్కడకు, మమత వాలకం
స్తూనే "ఏమయింది నీకు మళ్ళీ? నీవు నీ గదిలోపల
రు పెట్టుకొని పడుకున్నావుగదా? ఎలాబయటకు వెళ్లావ్?
"మళ్ళీ నాపై హత్యా ప్రయత్నం జరిగింది." అంటూ
ంత టూకీగా జరిగినదంతా చెప్పింది.

7

ాంతర్నా, చేతికర్రలూ పుచ్చుకుని లక్ష్మణరావూ, నాగ
ా, సుందరం పద్మినిని వెదకటానికి బయలు దేరారు.
ారి అనుమానం ప్రథమంగా అగాథం మీదకే మరలింది.
అగాథం అంచున నిలబడి, చెట్లల్లోనూ, పొదల్లోనూ
స్తున్నారు నాగరాజు, లక్ష్మణరావు. సుందరానికి అగాథం
రాయి ప్రతివంపూ తెలుసు. అందుకే అతడు చకచకా
యి అగాథంలోని చెరువు గట్టుకు చేరుకున్నాడు.
మరుక్షణంలోనే అతడు పెద్దగా కేక పెట్టాడు. "లక్ష్మణ
ారూ! పద్మిని ఇక్కడుంది!"
క్ష్మణరావూ, నాగరాజూ పరుగు పరుగున చుట్టూ తిరిగి

క్రిందికి వచ్చారు.

చెరువులోని నీళ్ళకు గజం దూరంలో పాలరాతి బండమీ
పద్మిని పడి ఉన్నది. ఆమె తల పగిలిపోయి మెదడు బయట
వచ్చింది. ఒక కాలు విరిగిపోయిఉంది. ఆమె కళ్ళు మాత్ర
తెరుచుకునే ఉన్నయ్, చూసేవాళ్ళు జడుసుకునేలా.

లక్ష్మణరావు చేతిలోని లాంతర్ని జారవిడిచి రెండు చే
ల్తోను ముఖాన్ని కప్పుకున్నాడు.

"వరలక్ష్మి పెంపకంలో అతి గారాబంగా పెరిగిన పద్మ
ఈ పాలరాతి క్వారీకే బలి అయిపోయింది దారుణంగా." అ
ఆక్రోశించాడు.

పద్మిని మృతదేహాన్ని చాపల్లో చుట్టి ఇంటికి తెచ్చార
బయటకు వెళ్లిన మగవాళ్లరాక కోసం ఆత్రంగా ఎదు
చూస్తున్న వరలక్ష్మి, మమత వాళ్ళు తెచ్చే చాపచుట్ట
చూస్తూనే, జరగరానిది జరిగిపోయిందని గ్రహించి అవాక్కం
పోయింది.

మమతను చూస్తూనే లక్ష్మణరావు అడిగాడు. "పద్మిని
చూసి నీవే అని పొరబడి, హంతకుడు ఆమెని అగాధంలో
త్రోసేశాడు. అయితే నిన్ను చంపటానికి యత్నించే హంత
డెవరై ఉంటారు?"

"ఏమిటో! నాకంతా అయోమయంగా ఉంది. నాకు బు
అసలు పని చేయడంలేదు!" అంది మమత.

వరలక్ష్మి నిల్చున్న పళంగా సోఫాలో కూలిపోయింది. లక్ష్మ
రావు సమయానికి పట్టుకుని ఆమె క్రింద పడిపోకుండా పట్టు
కున్నాడు.

"ఎక్కడదొరికింది నాతల్లి?" వరలక్ష్మి తేరుకునిఅడిగింది.

"ఎవరో ఆమెను అగాధంలోంచి త్రోశారు. అంతక

ర్యం అగాధం అంచున ఆమె హంతకుడితో పెనుగులాడి
ట్టగా నేలమీద గుర్తులు కనబడినయ్!''
"మమతా! నీపై జరిగిన హత్యా ప్రయత్నంలో నీకూ
గా గాయాలు తగిలినట్టున్నయ్ మళ్లీ!'' ఆమె కళ్లల్లోకి
సూ లక్ష్మణరావు అడిగాడు.
"అవును! బాగా దెబ్బలు తగిలినయ్!''
వరలక్ష్మి కళ్లు పెద్దవయినయ్ "నిజంగా హంతకుడితో
ణవలన ఏర్పడినవా? లేక నీవే పద్మినితో పెనగులాడి
ను అగాధంలోకి త్రోసేశావా?''
వరలక్ష్మి చేసిన నిందారోపణకు మమత ఆకులా వణికి
ుంది.
"లేదు! నేను ఈ రోజు అగాధం వేపుగా వెళ్లనేలేదు.
గదిలోంచి నేలమాళిగలోకి రహస్యమార్గం ఉంది.''
"అవేం మాటలు వరలక్ష్మి! మమతకు పద్మినిపై అంత
ఎందుకుంటుంది?'' లక్ష్మణరావు అడిగాడు.
"మీకు తెలియదు! ఈ రోజు పగలు ఇద్దరూ ఈ కప్ప
దనే కలియబడి కొట్టుకున్నారు. నేను వచ్చి ఇద్దర్నీ విడ
ను.'' అంటూ మమతవైపు తిరిగి అంది వరలక్ష్మి.
ట్లో అయితే వీలుపడదని, పద్మినిని ఏదో మిషతో
ధం దగ్గరకు తీసుకువెళ్లి ఆమెను అక్కడనుంచి నిర్దా
యంగా త్రోసేశావ్! నీకు సుందరాన్ని పెళ్లాడాలని ఉంటే
అమ్మాయిని చంపకుండానే, నీ కోరిక నెరవేర్చుకోలేక
సావా!'' వరలక్ష్మి కళ్లు కోపంతో, ఏడ్పుతో ఎరుపెక్కాయి.
"అసలు ఈ అమ్మాయి మనింట్లో అడుగు పెట్టినది
లా మనకు అన్నీ అరిష్టాలే చుట్టుకున్నాయ్!'' జలజమ్మ
లో ఆజ్యం పోసింది.

10

"అంతా అబద్ధం! నేనామెను హత్య చేయలేదు. న
ఎవరో హత్య చేయబోతే, చావు తప్పి కన్ను లొట్టబో
తప్పించుకు వచ్చాను. సుందరాన్ని పెళ్లి చేసుకోబోయే జ
ను, పద్మిని హత్య చేసిందంటే ఎంత నిజమో, పద్మినిని నే
చంపాననటమూ అంతే నిజం!" మమత పెద్దగా అరిచింది.

"ఏమిటి నీవనేది?" లక్ష్మణరావు అనుమానంగా అన
నంగా మమత వంక చూశాడు.

"నేను ఈ ఇంటికి వచ్చేసరికి జయ మాయమయిం
మీ కొత్త భార్య ముద్దు చెల్లెలు, జయకు నిశ్చయమై
సుందరంపై మనసు పడింది. సుందరం కోసం, ఈ అక్కా
చెల్లెళ్లు జయను మటు మాయం చేశారనే నాఅనుమాన
దానికి మీరేమంటారు?" మమత రెట్టించి అడిగింది లక్ష్మ
రావుని.

"భేష్! భేష్! తిన్న ఇంటివాసాల్ని లెక్కపెట్టినట్టుగా వ
ఇంటికేవచ్చి మమ్మల్నే ఆరోపిస్తున్నావ్‌గా! అసలు నీవు చె
రహస్య నేలమాళిగలు ఈ ఇంట్లో లేనే లేవు! నీవు చెప్పే
అబద్ధం!" వరలక్ష్మి ప్రతి నిందారోపణ చేసింది.

మమత లక్ష్మణరావువంక చూసింది.

"ఈ ఇంట్లో అలాటి నేలమాళిగ ఉన్నమాట నిజమే! క
దాన్ని చాలాకాలంగా వాడటంలేదు! అయినా ఎందుకీ వా
లాట? రేపుదయం పోలీసులువస్తారు. నిజా నిజాలు వా
బయటకు లాగుతారు. అంతదాకా ఎవరి గదులకు వా
వెళ్లిపొండి!" లక్ష్మణరావు కోపంగా, విసుగ్గా అన్నాడు.

11

తన బెడ్‌మీద వాలిపోయింది మమత. చుట్టూం చూపు
వస్తే, తన మీదనే హత్యానేరం వేశారు.

తను వచ్చిన నాటి నుంచీ జరిగిన సంఘటనల్ని నెమరు
సుకుని ఒకదానికొకటి ఏమైనా సంబంధం ఉన్నదేమో అని
దికింది.

జయ మాయమయి వారం రోజులయినా, ఆమె జాడ
ంతవరకూ తెలియలేదు. ఆమె చనిపోయినట్లుగా ఏ సాక్ష్య
ూ దొరకలేదు. అలా అని ఆమె బ్రతికే ఉన్నదని నిదర్శనమూ
భించలేదు.

ఆమె గదిలో బస చేసిన తనకు రాత్రిపూట ఒక స్త్రీ
కారం దర్శనమిచ్చింది.

ఆటు తర్వాత తను కామమ్మను చూసి వస్తుంటే అగా
ంలోకి తనను ఎవరో నెట్టివేశారు. ఆ వ్యక్తి ఎవరై ఉంటారు?
మత మనసు లో మెరుపు మెరిసింది. తనగదిలో మొదటి
జున వచ్చిన ఆకారం, కామమ్మ సైజుకి సరిపోతున్నది.
ంతేకాదు! అగాధం దగ్గర వ్యక్తిని గుర్తుకు తెచ్చుకుంటే
దిగూడా కామమ్మేనా అనిపిస్తున్నది.

జయను గూడా ఆమే హత్య చేసి ఉంటుందా? జయను
స్పప్పట్నుంచి, తల్లిలాగ పెంచినది కామమ్మే. అటువంటిది,
న్నకూతురులాంటిదాన్ని చంపే అవసరం ఎందుకుంటుంది?

తను కామమ్మ ఇంటికి వెళ్ళినప్పుడు, తను తిరిగి రాబో
ంటే, కాఫీ కాచమనీ, అది చేసి పెట్టమనీ, ఇది చేసి పెట్ట
నీ, తనకు చీకటి పడేదాకా పనులు పురమాయించి, అక్కడే
ంచింది. కనుక ఈ ప్రయత్నం కామమ్మ పనే అయి
ంటుంది.

కానీ కామమ్మకు తనను చంపాల్సిన అగత్యం ఏముంది?
గాధంలో పడకుండా తను తప్పించుకు వచ్చానని తెలిశాక
నను నేలమాళిగలోకి రప్పించి మళ్ళీ రెండోసారి హత్య చేసే

ప్రయత్నం జరిపిందీ ఆమేనా?

ఇన్ని పనులు ఒక్కరే చేయగలరా? అందుకు మరో వ్యక్తి సాయం అయినా ఉండాలి. ఆ రెండో వ్యక్తి ఎవరై ఉంటారు బహుశా జలజమ్మ అయి ఉండవచ్చునా?

ఈ హంతకుడు ఎవరన్నాగానీ ఏ ఉద్దేశంతో అయినాగా పద్మినిని చంపాల్సిన అవసరం ఏముంది.

అన్నీ ప్రశ్నలే! సమాధానాలు అంతుపట్టని ప్రశ్నలు!

ఈ హత్యలకు సుందరం బాధ్యత ఏమన్నా ఉందా? అవును ఒక రకంగా సంబంధం ఉన్నది. సుందరాన్ని వివాహమా దలుచుకున్న యువతులిద్దరూ, జయ, పద్మిని, హత్య చేయ బడ్డారు. అంటే ఈ దఫా తన వంతేనా?

కామమ్మ, సుందరం! కామమ్మ, సుందరం! ఈ రెండ పేర్లే మమత చెవుల్లో మారు మ్రోగుతున్నయ్. రేపు తెల్ల రుతూనే వీళ్ళిద్దరి అంతు తేల్చుకోవాలి!

లాభం లేదు! రేపుదయానికి పోలీసులు వచ్చేస్తారు రంగ లోకి. ఈ లోపల మరికొన్ని సాక్ష్యాలు మాయ మవుతయ్.

కనుక తను ఏదన్నా చేయదలుచుకుంటే ఇప్పుడే ఈ క్షణంలోనే చేసెయ్యాలి. రిస్టువాచీ చూసుకుంది. అర్ధరాత్ర దాటి రెండుగంటలయింది.

బెడ్మీదనుంచి లేచి వులెన్ కోటు తొడుక్కుంది డ్రాయరు తెరచి జయ తండ్రి గదిలోంచి సంగ్రహించిన పిస్టల్ తీసి హ్యాండ్ బ్యాగ్లో వేసుకుంది.

పిల్లిలా అడుగులు వేసుకుంటూ ఆ ఇంట్లోంచి బయట జారుకుంది. ఇంట్లో అందరూ ఎవరి గదుల్లో వారు దుఃఖ రేకంలో పడుకున్నట్టున్నారు. ఎక్కడా అలికిడి లేదు.

ఆరు బయట మంచు పడుతోంది. ముందుగా సుందర

ంటికి వెళ్ళి అతడితో తన అనుమానాల్ని చర్చించి, అతన్ని
ంటబెట్టుకుని కామమ్మ ఇంటికి వెళ్ళాలి. ఇన్ని సంఘటనలు
ిగాక, తను ఒంటరిగా వెళ్లటం తన ప్రాణాలకు ముప్పు
మ్చుకోవటమే అవుతుంది.

సుందరం ఇంటి గుమ్మం ముందు నిలబడి సుందరాన్ని కేకే
ంది మమత. లోపల్నుంచి సమాధానం రాలేదు. తలుపు తట్టు
మని తలుపుమీద చెయ్యి వేసిందో లేదో వెంటనే తలుపు
ుచుకుంది.

ముందుహాల్లో పెద్దలాంతరు వెలుగుతోంది. ఒకప్రక్కగా
మనిషి దుప్పటి గొంతువరకూ కప్పుకుని పడుకుని నిద్ర
తున్నది.

సుందరం ఇంట్లోలేడని గ్రహించింది ఆమె. కామమ్మ
టికన్నా వెడదామని వెనుదిరిగింది. ఆమె చూపు టేబుల్
ొదున్న తన ఫోటో మీద పడింది.

తన ఫోటో సుందరం ఇంట్లోకి ఎలా వచ్చిందా అని
్చర్య పోయింది. ఆ ఫోటోని తను జయకు ఇచ్చింది ఇది
లో. అదిక్కడకు ఎలా వచ్చింది?

ఆ విషయం తరువాత తేల్చుకోవచ్చని మళ్లీ బయలు
ంది మమత. అంతలోనే ఆమెకు మరో ఆలోచన వచ్చి
ంది.

చిన్న కాగితం తీసుకుని, తను సుందరం కోసం వచ్చినట్టూ,
ఁడా ఇంట్లో లేనందువల్ల కామమ్మ ఇంటికి పోతున్నట్టుగా
ి మీద రాసింది. ఆ కాగితాన్ని మడచి తన ఫోటో ఫ్రేమ్
గుచ్చింది.

9

గేటు నెట్టుకుని లోపలకు వెళ్లింది మమత. కిటికీల్లోంచి

సన్నని వెలుగు కనుపిస్తున్నది.

తలుపులోపల గడియపెట్టిఉంది. ఊచలులేని పెద్దకిటికీల తలుపులు దగ్గరగావేసి ఉన్నాయ్.

మెల్లిగా, అతి కష్టంమీద మమత కిటికీలోకి ఎక్కింది. చప్పుడు కాకుండా లోపలకు జారింది.

టేబుల్‌మీద కొవ్వొత్తి మందంగా వెలుగుతున్నది. అడుగులో అడుగు వేసుకుంటూ హాలు మధ్యలోకి వెళ్లి నిలబడి, చుట్టూ కలయ జూసింది.

అంతలోనే ఎవరో ఆమె మెడ త్రిప్పటానికి వీల్లేకుండ గట్టిగా పట్టుకున్నారు. "ఇంత జరిగాక కూడా నీవు ఎంతకైనా తెగించి నా ఇంటికి వస్తావని ముందే ఊహించాను." అన్నది ఆ కంఠం కర్కశంగా.

పాము స్పర్శ తగిలినట్టుగా మమత ఉలిక్కిపడింది ఆమె అనుమానం పటాపంచలైంది. అదే స్పర్శ తనను అగాధంలోకి త్రోసింది. అదే స్పర్శ నేల మాళిగలో తన ప్రాణాలు తీయటానికి ప్రయత్నించింది.

"కామమ్మా! నీ రహస్యం తెలిసిపోయింది! ఇకనన్ను మభ్య పెట్టలేవు!" అంది మమత.

"నా రహస్యం నీకు తెలియవచ్చు. కానీ నీ నుంచి ఆ రహస్యం బయటకు మాత్రం పొక్కకుండా చేసి తీరతాను. నాచేతు లోంచి రెండుసార్లు తప్పించుకున్నావ్! రెండుసార్లు నీవు చచ్చి పోయావనే పొరబాటు పడ్డాను. ఈ దఫా, నా కసి దీరా, తీరిగ్గా, చచ్చేదాకా చంపి తీరతాను." కామమ్మ వికటంగ నవ్వింది.

సుకుమారంగా ఉన్న మమతను తన ఉక్కు చేతుల్లో బంధించి, ఆమెను లోపల గదిలోకి నెట్టుకెళ్ళింది కామమ్మ.

తాడు తీసుకుని మమత కాళ్ళూ చేతులూ బలంగా బంధం
సింది.

వంట ఇంట్లోంచి పెద్దకత్తిని తెచ్చి దాన్ని గట్టిగా రుద్ద
గింది, రాతిమీద.

మమత తను ఇలా వచ్చినందుకు బాధపడలేదు. ఆమె
నసులో సరికొత్త ఆలోచన వచ్చింది.

"కామమ్మా! నీ చేతిలో నాకు ఎటూ చావు రాసిఉంది.
యితే జయ ఏమైందో తెలుసుకోవాలని ఉంది, చచ్చేలోపుగా?

మమత మాటలకు కామమ్మ గర్వంగా నవ్వింది."ఇదే
త్తితో జయను హత్య చేశాను. ఆమె అస్తిపంజరం ఇంకా
ల మాళిగలోనే ఉంది నీవుచూడలేదా?

"నీవా? జయను హత్య చేయుటనూ? చిన్నప్పట్నుంచీ నీ
తులతో పెంచిన జయను! నేను నమ్మలేకుండా ఉన్నాను!"

ఆమె పొగడ్తకు కామమ్మ ఉబ్బిపోయింది. "ఆమెను నాచే
లతోనే పెంచిన మాట వాస్తవమే! కానీ లోకానికి తెలియని
షయం ఇంకోటి ఉంది. లక్ష్మణరావుకూ, నాకూ చాలకాలంగా
క్రమ సంబంధం ఉంది. ఆ రకంగా అతడ్ని నా చెప్పు చేతల్లో
ంచుకున్నాను.

"అకస్మాత్తుగా, సిటీకి వెళ్లిన లక్ష్మణరావు మరో వగలాడిని
ళ్లాడి, వెంట తెచ్చుకున్నాడు. అందువలన లక్ష్మణరావుపై
 దీర్చుకోవటానికి జయను చంపాను. ఆ హత్యానేరం
లక్ష్మిపైకి పోతుందని ఆశించాను.

"కానీ ఈ లోపలే నీవు రంగం మీదకు వచ్చావ్! నా రహ
స్యన్ని వెదికి పట్టుకుంటావనే అనుమానం కలిగింది నాలో.
ందుకే నీవు క్రితంసారి మా ఇంటికి వచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు
న్ను అగాధంలోకి త్రోసేశాను. వెనుకనుంచివచ్చి. అగాధంలో

పడిపోతూ నీవు పెద్దగా అరిచావు. ఆ కేకకు ఎవరైనా అటుగా వచ్చి నన్ను గుర్తిస్తారేమో అని వెంటనే పారిపోయాను. నీ అదృష్టం బాగుండి ఆ తడవకు నీవు బ్రతికి బయటపడ్డావ్!

"నేలమాళిగలో నిన్ను బలంగా తన్నినప్పుడు నీవు చలనం లేకుండా పడిపోయావ్ క్రింద. అక్కడ నేలమీద విషం పూయబడిన మేకులు తలక్రిందులుగా పాతబడి ఉన్నయ్. నీవు వాటిమీద పడి చనిపోయావనుకుని, నేను వెళ్లిపోయాను." కామమ్మ ఆగింది.

"అయితే పద్మిని నీకేమపకారం చేసిందని ఆమెనుచంపావ్!"

"నేల మాళిగలో నీ పని బట్టిన తర్వాత, నేను అగాధం ప్రక్కగా నడిచి వస్తున్నాను. అంతరాత్రివేళ పద్మిని అక్కడ తారాడుతున్నది, ఎందుకో! ఆమెను చూసి ముందు నీవే, నేల మాళిగలోంచి తప్పించుకువచ్చావని భ్రమసి భయంతో, ఆమెను అగాధంలోకి నెట్టటానికి ప్రయత్నించాను. ఆమె పెనుగులాడింది. ఆ పెనుగులాటలో మేం ఒకర్నొకరం గుర్తు పట్టుకున్నాం. ఆమె నీవు కాదని తెలిశాక కూడా, నా రహస్యాన్ని కాపాడుకోవడం కోసమని ఆమెను చంపక తప్పలేదు.,"

"అంత రాత్రివేళ పద్మిని అక్కడ ఎందుకు తారట్లాడు తున్నదో తెలుసా? నేనూ, సుందరం రహస్యంగా ప్రణయం జరువుకుంటున్నామేమో కనిపెట్టాలని వచ్చింది. పాపం! చివరకు తన ప్రాణాల్ని బలి పెట్టుకుంది."

"నీవు మాత్రం చేసిన దేమిటి? రెండు సార్లు చావు తప్పించుకుని గూడా మళ్లీ మూడోసారి వచ్చావ్!" కామమ్మ వెటకారంగా అంది, చూపుడు వ్రేలితో కత్తిపదును చూస్తూ.

"కామమ్మా! ఈ సారికి ప్రాణాలతో వదిలెయ్! ఇటునుంచి ఇటే మా ఊరు వెళ్లిపోతాను. ఇక ఎన్నడూ ఈ చాయాలకు

ాను! నీ ఊసే ఎత్తను సరా?'' ప్రాధేయపడుతున్నట్టుగా
అంది మమత.

"ఎంత ఆశ! నీ సంగనాచి కబుర్లు నా దగ్గర కాదు. నా
ుట్టుమట్లులన్నీ తెలుసుకున్న నిన్ను ఇంకొక్క క్షణంగూడా
దలను!'' అంటూ కత్తి గురి చూపుతూ ఆమె మీదకు
ాసాగింది కామమ్మ.

మమత తను ఒంటరిగా వచ్చినందుకు మరో దఫా విచా
ంచింది.

లక్షాధికారి లక్ష్మణరావు తన చేతుల్లోంచి జారిపోయాడని
రుసగా మూడు హత్యలు చేయడానికైనా వెనుదీయడంలేదు,
ఈ కామమ్మ. అదీ వయసులో ఉన్న కన్యలను!

వయసు మళ్లిన కామమ్మకే ఆస్తిపైన, మగవాడి మీద
ంత మక్కువ ఉంటే, ప్రాయంలోఉండి, అనుభవించవలసిన
ీవితం బోలెడంత ఉన్న జయ, పద్మినీల సంగతేమిటి అను
ంది మమత.

20

కామమ్మ కళ్లు క్రూరంగా తననే చూస్తున్నయ్. ఆమె
ళ్లు కోరుకుతూ తనకి ఇంకా ఇంకా చేరువయింది.

కామమ్మ చేతిలోని మూడడుగుల కత్తిమొన ఆమె గుండెల
గ్గర ఆనింది.

భయంతో మమత కెవ్వున అరిచింది. ఆ సంగతి గ్రహిం
న కామమ్మ తన రెండో చేతితో ఆమె నోటిని నొక్కేసింది
లంగా.

మమత గట్టిగా కళ్లు మూసుకుంది, గుండెల్లో కత్తి దిగ
ాన్ని ఊహించుకుంటూ.

కత్తి వెనక్కుపోయింది. మమత ఆశ్చర్యంతోకళ్లుతెరిచింది.

ఆరడుగుల సుందరం బలిష్టమైన హస్తాల్లో రాక్షసిలాంటి కామమ్మ తన్నుకుంటుంటోంది. ఆమె చేతిలోని కత్తి క్రింద పడిపోయింది.

"సుందరం!" ఆనందంతో అరిచింది మమత.

కామమ్మను కట్టి పడేసి, మమతను విడిపించాడు సుందరం.

"మమతా! జయకు నిశ్చయమైన ముహూర్తానికే మన పెళ్ళి జరుగుతుంది!" అన్నాడు ఆమె చెవిలో.

"లాభం లేదు సుందరం! నిన్ను ప్రేమించిన వారందరికీ ప్రాణ గండం ఉంది. నేను పదేళ్లపాటు బ్రతకాలంటే నిన్ను చేసుకోగూడదు. నిన్ను వివాహమాడాలని ఆశించిన జయ ఏమయింది? నీపై మోజు పడిన పద్మిని ఎలా అంత మొందింది? చివరకు నేనూ నీ వ్యామోహంలో పడే సరికి, నాకే గతి పట్టిందో చూశావా?"

సుందరం పెద్దగా నవ్వాడు." నాపై అనవసరంగా ఆరోపణ చేస్తున్నావ్! జయ, పద్మిని మరణాలకు నేను బాధ్యుడ్ని కాదు! ఇదుగో! ఆ ఇంటికి దాపురించిన ఈ శనిగ్రహం మూలాన్నే ఇన్ని హత్యలూ జరిగినయ్!"

దూరంగా పోలీస్ జీప్ ఆ గ్రామంలో ప్రవేశించడం చూస్తూనే కామమ్మ ముఖంలో కత్తివాటు వేసినా నెత్తురు చుక్క లేకుండా పోయింది.

—: అయిపోయింది :—